

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 369 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 19 మార్చి 2025 | వెల : 4/-

## దీర్ఘకాలిక సమస్యకు
# పరిష్కారం దిశగా..

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం
- మూడు గ్రూపులుగా విభజించి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తయారు
- తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్
- ఎస్సీల్లో 3.288 శాతంగా ఉన్న వెనుకబడిన 15 కులాలను గ్రూప్-1లో చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు
- మధ్యస్థంగా లబ్ధిపొందిన 62.748 శాతంగా ఉన్న 18 కులాలను గ్రూప్-2లో చేర్చి వీరికి 9శాతం రిజర్వేషన్లు అమలు



హైదరాబాద్

దీర్ఘకాలికంగా ఎటూ తేలకుండా ఉండిపోయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గకరణకు లైన్ క్లియర్ కావడంతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. తాజాగా తెలంగాణ శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా.. వీటిని వివిధ గ్రూపులుగా విభజించి అమలు చేయనున్నారు. ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గంలో మాల, మాదిగలతో పాటు ఇతర ఉప కులాలందరికీ కలిపి ఈ రిజర్వేషన్లు అమలు చేసేవారు. దీంతో తక్కువ శాతం జనాభా ఉన్న వారు ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారంటూ అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో - మిగతా3లో



తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు
## 'సుప్రీం' నోటీసులు!

- కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.
- కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్
- స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు

## ఇదేమి ప్రభుత్వం



- క్వశ్చన్ అవర్ లేకుండా అసెంబ్లీనా
- ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుంది
- ఈరోజు కీలకమైన ప్రశ్నలు ఉన్నాయని సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలను రద్దు చేసుకుంది
- బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది
- సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను సైతం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు.



## ఓటర్ ఐడీతో
## ఆధార్ లింక్

- సీఈసీ, కేంద్ర హెూంశాఖ కార్యదర్శి కీలక భేటీ!
- ఇటీవల నకిలీ ఓటర్ కార్డ్ విషయంలో పార్లమెంట్‌తో పాటు బయట గందరగోళం నెలకొన్నది
- ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి.
- దశాబ్దాల నాటి డూప్లికేట్ ఓటరు ఐడీ నెంబర్స్ సమస్యను రాబోయే మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ

## బీసీ సంఘాలు
# అలా చేయొద్దు

- ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయి
- ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారు
- దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోంది
- ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దే
- 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం
- రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత
- బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని
- భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారు
- రేవంత్ కీలక సూచన



హైదరాబాద్

పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు - మిగతా3లో

## మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ

- జాబితాలో దక్షిణాది నగరాలు..!
- గతేడాది ఇదే సమయంలో 2023-24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది
- ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది
- ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గింది
- సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక



## ప్రధానికి, రైల్వే మంత్రికి రేవంత్ లెటర్

- బీసీలకు విద్య, ఉద్యో, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చే బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది
- దీన్ని కేంద్రం ఆమోదిస్తే తప్ప రిజర్వేషన్ అమలు చేయడం సరికాదు
- తెలంగాణ నుంచి వచ్చే అఖిలక్షం కలిసేందుకు సమయం ఇవ్వాలని ప్రధానమంత్రికి లేఖ
- బీసీ రిజర్వేషన్ అంశంపై చర్చించేందుకు అపాయింట్ ఇవ్వాలని అందులో విజ్ఞప్తి
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కూడా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ




హైదరాబాద్

తెలంగాణ శాస సభ బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును ఆమోదించింది. ఈ ఇష్యూను ఇప్పుడు దీన్ని కేంద్రం కోర్టులో వేసిన రేవంత్ సర్కారు దానిపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందుకే ఈ అంశంపై ప్రధానమంత్రి మోదీకి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. బీసీలకు విద్య, ఉద్యో, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చే బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. దీన్ని కేంద్రం ఆమోదిస్తే తప్ప రిజర్వేషన్ అమలు చేయడం సరికాదు. అందుకే ఈ ఇష్యూలో కేంద్రం వద్దకు అఖిలపక్షం తీసుకెళ్లాలని నిర్ణయించారు. తెలంగాణ నుంచి వచ్చే అఖిలక్షం కలిసేందుకు సమయం ఇవ్వాలని ప్రధానమంత్రికి లేఖ రాశారు రేవంత్ రెడ్డి. బీసీ రిజర్వేషన్ అంశంపై చర్చించేందుకు అపాయింట్ ఇవ్వాలని అందులో విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ ప్రకారం ఉన్న రిజర్వేషన్‌లో 50% మించి ఉండకూడదు. ఇప్పుడు తెలంగాణ ఆమోదించిన బిల్లు చట్టం కావాలంటే పార్లమెంటులో రాజ్యాంగ సవరణ అవసరం ఉంటుంది. అందుకే దీనిపై - మిగతా3లో

# మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీ నగరం మరోసారి మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో (అక్టోబర్ నుంచి జనవరి 31 వరకు) ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఇది ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే చాలా ఎక్కువగా. శుభవార్త ఏంటంటే.. ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది. గతేడాది ఇదే సమయంలో 2023-24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నగరం దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్‌కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఢిల్లీతో పోలిస్తే భారీగా తక్కువ ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిందని.. చెన్నై, హైదరాబాద్‌లో అలాగే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. హైదరాబాద్‌లో పీఎం 2.5 సగటున క్యూబిక్ మీటర్‌కు 52 మైక్రోగ్రాములు, ముంబయిలో 50, బెంగళూరులో 37, చెన్నైలో 36 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా నివేదిక తెలిపింది.

అయితే, ఢిల్లీలో కాలుష్యం తగ్గినప్పటికీ పరిస్థితి తీవ్రంగానే ఉందని డేటా పేర్కొంది. కాలుష్యం ఇప్పటికీ ఆరోగ్య ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 15 మైక్రోగ్రాములకు మించకూడదు. ఢిల్లీలో కాలుష్య స్థాయి



పదకొండు రెట్లు ఎక్కువగా ఉన్నది. ఢిల్లీతో పాటు ఇతర మెట్రో నగరాల్లో కాలుష్యం తగ్గించడంపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. మొదట వాహనాల కాలుష్యాన్ని నియంత్రించాలని.. ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహించాలని.. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు. పర్యావరణ అనుకూల పరిశ్రమలను స్థాపించేలా చూడాలని చెబుతున్నారు. కర్మాగాల నుంచి వచ్చే పొగపై కఠినమైన నియంత్రణ అవసరమని.. చెత్తను కాల్చడంపై నిషేధం విధించాలని చెబుతున్నారు. వాస్తవానికి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో పెద్ద ఎత్తున చెత్తను కాల్చివేస్తున్న విషయం తెలిసిందే. మొక్కలను నాటడం.. నగరాల్లో పచ్చదనం పెంపుపై దృష్టి సారించడం అవసరమని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

# అంతా ఛావా వల్లే.. అసెంబ్లీలో సీఎం ఫడ్నవిస్ కీలక ప్రకటన

**ముంబై:** నాగపూర్‌లో గత రాత్రి నుంచి నెలకొన్న ఉద్రిక్తతలకు ఒక రకంగా 'ఛావా' సినిమానే కారణమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మొఘలాయి చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలనే డిమాండ్‌తో మొదలైన ఆందోళన కాస్త హింసాత్మకంగా మారడం.. ఆపై నెలకొన్న కర్ఫ్యూ పరిస్థితులపై ఆయన ఇవాళ అసెంబ్లీలో కీలక విషయాలు వెల్లడించారు. ఇక్కడ నేను కేవలం ఒక సినిమాను మాత్రమే తప్పుపట్టాలని అనుకోవడం లేదు. కానీ, ఇలా మాట్లాడక తప్పడం లేదు. శంభాజీ మహరాజ్ చరిత్రను ఛావా చిత్రం ప్రజల ముందు ఉంచింది. అదే సమయంలో పలువురి మనోభావాలు రగిలిపోయాయి. అందుకే ఔరంగజేబు మీద వ్యతిరేకత అంశం ఒక్కసారిగా తెర మీదకు వచ్చింది. అయితే.. ఇదంతా పక్కా ప్రణాళిక బద్ధంగా జరిగిన కుట్ర అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఔరంగజేబు సమాధి తొలగించాలనే డిమాండ్‌తో సోమవారం సాయంత్రం వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ధర్నా చేపట్టాయి. కర్రలతో ఔరంగజేబు నకిలీ సమాధి ఒకదానిని ఏర్పాటు చేసి తగలపెట్టారు. కాసేపటికే మతపరమైన ప్రతులు తగలబెట్టారని ప్రచారం రేగింది. ఇది కాస్త తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాబట్టి ఇందులో కుట్రకోణం కూడా దాగి ఉండొచ్చు అని అన్నారాయన. అయితే చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్నా సహించేది లేదని.. కులం, మతం ఏదైనా సరే ప్రజలు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవాలని సూచించారాయన. అదే సమయంలో ఉద్రిక్తతలకు కారణమయ్యే వాళ్లపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలంతా సమన్వయంతో పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు



సహకరించాలని అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే.. గత రాత్రి నాగ్‌పూర్ లో భారీ ఎత్తున విధ్వంస కాండ జరిగింది. రాళ్లు రువ్వుకుంటూ.. పలు వాహనాలకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు.. పోలీసుపైకి రాళ్లు రువ్వారు. ఈ దాడుల్లో.. కేవలం పోలీసులకే 33 మందికి గాయాలైనట్లు సమాచారం. అయితే సాధారణ పౌరులు ఎంత మంది గాయపడ్డారనేదిపై అక్కడి మీడియా ఛానెల్స్ తలా ఓ ఫిగర్ చెబుతుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన చిత్రంలో లీడ్ రోల్ శంభాజీగా విక్కీ కౌశల్ శంభాజీ భార్య యేసుబాయిగా రష్మిక, ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా తమ ఫెర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ టైంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఈ చిత్రాన్ని ఆకాశానికి ఎత్తారు. మరాఠా యోధుడు శంభాజీ పోరాటాన్ని, త్యాగాన్ని ఇప్పటి తరానికి తెలియజేసిన ఈ చిత్రం నిజంగా ఓ అద్భుతమంటూ కొనియాడారు.

# 44 ఏళ్ల నాటి దళితుల ఊచకోత కేసు.. ముగ్గురు నిందితులకు ఉరిశిక్ష విధించిన ప్రత్యేక కోర్టు!

దాదాపు 44 ఏళ్లనాటి దళితుల ఊచకోత కేసులో ఉత్తరప్రదేశ్‌లోని ప్రత్యేక కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. సామూహిక హత్యల కేసులో ముగ్గురు దోషులకు కోర్టు మరణశిక్ష విధించింది. ఇద్దరు దోషులకు ఒక్కొక్కరికి రూ. 2లక్షలు, మరో దోషికి రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. ఫిరోజాబాద్‌లోని జస్రానాలోని దిహులి గ్రామంలో 1981 నవంబర్ 24న జరిగిన 24 మంది దళితుల ఊచకోత కేసులో కోర్టు తీర్పును వెల్లడించింది. ఆ తర్వాత నిందితులను మైన్‌పురి జిల్లా జైలుకు తరలించారు.

**అప్పీల్‌కు అవకాశం..**

ఈ కేసులో నిందితులైన కెప్టెన్ సింగ్, రాంసేవక్, రాంప్‌లను భారీ భద్రత మధ్య మెయిన్‌పురి జిల్లా నుంచి పోలీసులు ఉదయం 11.30 గంటలకు ఏడీజే స్పెషల్ రాబరీ ఇందిరా సింగ్ కోర్టులో హాజరు పరిచారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తరఫున రోహిత్ శుక్లా కోర్టు ఎదుట వాదనలు వినిపించారు. మారణహోమం కేసులో సాక్ష్యాలను పరిశీలించి.. నిందితులకు మరణశిక్ష విధించాలని కోర్టును కోరారు. కేసులో వాదనలు విన్న కోర్టు దోషులుగా తేలిన కెప్టెన్ సింగ్, రాంసేవక్, రాంపాల్‌కు మరణశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. న్యాయమూర్తి తీర్పును ప్రకటించిన తర్వాత ముగ్గురు దోషులు కోర్టులోనే విలపించారు. వారి బంధువులు సైతం కంటతడిపెట్టారు. కోర్టు నిందితులకు 30 రోజుల్లోగా మరణశిక్షకు వ్యతిరేకంగా హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. కోర్టు తీర్పు నేపథ్యంలో 14 రోజుల పాటు దోషులు జైలులోని క్వారంటైన్ బ్యారక్‌లో ఉండనున్నారు. సమయానికి ఆహారం తీసుకుంటున్నారా? నిద్రపోతున్నారా? అని పరిశీలిస్తారు.

**అసలు ఏం జరిగిందంటే..!**

ఫిరోజాబాద్ జిల్లాలోని జస్రానా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని



దిహులి గ్రామంలో 24 మంది దళితులను ఊచకోత కోశారు. ఈ సంఘటన 1981 నవంబర్ 18న సాయంత్రం 6 గంటలకు జరిగింది. దోపిడీ దొంగలు సంతోష్, రాధే ముఠా ఆయుధాలతో దిహులి గ్రామంలోకి ప్రవేశించి.. ఓ కేసులో మహిళలు, పిల్లలతో పాటు పలువురిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అంతే కాకుండా దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో 24 మంది మరణించారు. ఈ ఘటనపై దిహులికి చెందిన లాయక్ సింగ్ 1981 నవంబర్ 19న జస్రానా పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేశారు. రాధేశ్యామ్ అలియాస్ రాధే, సంతోష్ సింగ్‌తో పాటు 20 మందిపై జస్రానా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసు మెయిన్‌పురి నుంచి అలహాబాద్ కోర్టులో కొనసాగింది. 19 అక్టోబర్ 2024న కేసును మళ్లీ మెయిన్‌పురి సెషన్ కోర్టుకు బదిలీ చేశారు. జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు ప్రత్యేక రాబరీ కోర్టులో విచారణ జరిగింది. ఈ ఘటనలో 20 మందిపై కేసు నమోదవగా.. విచారణ సమయంలోనే 13 మంది మరణించారు.

**కేసు వివరాలు..**

మారణం హోమానికి పాల్పడ్డారంటూ గ్యాంగ్ లీడర్ సంతోష్, రాధేశ్యామ్.. ముఠా సభ్యులు కమ్రుద్దీన్, శ్యామ్‌వీర్, కున్వర్‌పాల్, రాజే, భూరా, ప్రమోద్ రాణా, మలా?న్ సింగ్, రవీంద్ర సింగ్, దుర్గ్‌పాల్ సింగ్ కుమారుడు యుధిష్ఠిర్, మాన్ని సింగ్ కుమారుడు యుధిష్ఠిర్, మాన్ని సింగ్ కుమారుడు పంచమ్, లక్ష్మీ, ఇందల్, రుఖ్న్, జ్ఞానచంద్ర అలియాస్ గిన్నా, కప్తాన్ సింగ్, రాంసేవక్, రాంపాల్‌పై కేసు నమోదైంది. లక్ష్మీ, ఇందల్, రుఖ్న్, జ్ఞానచంద్ర అలియాస్ గిన్నా, కప్తాన్ సింగ్, రాంసేవక్, రాంపాల్ తప్ప అందరూ మరణించారు. కోర్టులో డెత్ రిపోర్ట్ సైతం దాఖలైంది. లక్ష్మీ, ఇందల్, రుఖ్న్, గిన్నా ఇప్పటికీ పరారీలో ఉన్నారు. ఈ కేసులో పలువురిని సాక్ష్యులుగా చేర్చారు. ఇందులో కుమార్ ప్రసాద్ సాక్ష్యం కీలకంగా మారింది. ఆయన ప్రత్యక్ష సాక్షిగా ఉన్నారు. మారణహోమంపై ఆయన ఊచకోత, దోపిడీపై సాక్ష్యం అందించారు. ఈ ఘటన 1981 నవంబర్ 18న జరిగింది. దిహులిలో 24 మందిని అదే రోజు రాత్రి జస్రానా కోర్టులో కేసు నమోదైంది. 1982 ఫిబ్రవరి 26 వరకు ప్రధాన నిందితులు రాధే, సంతోష్ సహా 15 మంది నిందితుల అరెస్టు అయ్యారు. 1982 ఫిబ్రవరి 26న కోర్టులో చార్జిషీట్ దాఖలైంది. 1982 మే 13న కోర్టులో నిందితులపై అభియోగాలు మోపారు. 1982 మే 13న హైకోర్టు ఆదేశాల మేరకు కేసు ప్రయాగ్‌రాజ్ సెషన్ కోర్టుకు బదిలీ అయ్యింది. 19 అక్టోబర్ 2024న కేసును మళ్లీ మెయిన్‌పురి సెషన్ కోర్టుకు బదిలీ చేశారు. తాజాగా ముగ్గురు దోషులకు కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది.

## ఆమె క్షేమంగా వస్తే చాలు.. మాకు పండుగే!



**ఢిల్లీ:** తొమ్మిది నెలలపాటు అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్‌లు ఎట్టకేలకు భూమికి తిరుగు పయనమయ్యారు. వ్యోమగాములంతా సురక్షితంగా భూమ్మీద అడుగు మోపాలని కోట్ల మంది ప్రార్థిస్తున్నారు. అయితే ఒక ఊరు మాత్రం ప్రత్యేకంగా సునీత క్షేమం కోసం పూజలు, హోమాలు చేస్తోంది. ఆమె రాకను ఒక పండుగలా జరిపేందుకు సన్నాహాలు చేస్తోంది. సునీతా విలియమ్స్ భారత సంతతి అనే విషయం తెలిసిందే కదా. గుజరాత్‌లోని మెహసానా జిల్లా ఝూలాసన్ ఆమె పూర్వీకుల గ్రామం అక్కడ ఇప్పటికీ ఆమెకు బంధువులు ఉన్నారు. కిందటి ఏడాది.. సునీత అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయినప్పటి నుంచి వాళ్లంతా ఆందోళనతోనే ఉన్నారు. ఆమె క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు.. ఆమె తిరిగి వస్తుండడంపై వాళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "నా సోదరి సునీతా రాక కోసం మేమంతా ఎంతో ఎదురుచూస్తున్నాం. సునీత తల్లి, సోదరి, సోదరుడుతో సహా ఈ దేశంలోని కుటుంబంలోని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారు. ఆమె సురక్షితంగా కిందకు దిగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. సునీత కోసం దేవాలయాలకు వెళ్లి పూజలు చేశాం. సునీతా కోసం యజ్ఞం నిర్వహిస్తున్నాం" అని ఆమె సోదరుడు దినేశ్ అంటున్నారు. మరోవైపు ఊరు ఊరంతా.. సునీత రాకను చిరస్మరణీయమైన రోజు.. దేశం గర్వించదగిన రోజుగా చెబుతోంది. దీపావళి పండుగలా ఆమె రాకను సంబురంగా జరిపేందుకు సిద్ధం అయ్యింది. సునీతా విలియమ్స్ గతంలో రెండుసార్లు భారత్ పర్యటనకు వచ్చారు. 2007లో తొలిసారి ఇండియాకు వచ్చిన ఆమె.. ఝూలాసన్‌తో పాటు సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు. తిరిగి 2013లో పర్యటనకు వచ్చి.. కోల్‌కతా, న్యూఢిల్లీతో పాటు తన పూర్వీకుల గ్రామాన్ని సందర్శించారు. ఆ సమయంలో ఝూలాసన్ గడ్డకు ఆమె ప్రత్యేకంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే.. కిందటి వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చేందుకు అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ లోకి వీరు చేరుకున్నారు. ఈ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి భూమ్మీదకు బయల్దేరింది. స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ ఐఎస్ఎస్‌ను వీడే అన్‌డాకింగ్ దృశ్యాలను ప్రపంచమంతా వీక్షించేందుకు నాసా ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది.

## వ్యోమగామి సునిత విలియమ్స్కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ



**న్యూఢిల్లీ :** దాదాపు 9 నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత సంతతికి చెందిన వ్యోమగామి సునిత విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఈ లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు.సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని.. ఆమె కొన్ని వేల మైళ్ల దూరంలో ఉన్నా.. మన హృదయాలకు దగ్గరగా ఉంటారని మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు

## ఓటర్ ఐడీతో ఆధార్ లింక్




త్వరలోనే ఓటర్ ఐడీతో ఆధార్‌ను అనుసంధించనున్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి మంగళవారం భేటీ అయ్యారు. ఈ భేటీలోనే ఓటర్ ఐడీ, ఆధార్ అనుసంధానంపై చర్చించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఈసీలు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషీ న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవో, ఎన్నికల కమిషన్ సాంకేతిక నిపుణులతో సమావేశం నిర్వహించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 నిబంధనల ప్రకారం.. ఓటర్ ఐడీకార్డును ఆధార్‌తో అనుసంధానంపై చర్చించారు.

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ, ఎన్నికల కమిషన్ సాంకేతిక నిపుణులు త్వరలో ఈ విషయంలో మరింత చర్చలు జరపాలని నిర్ణయించారు. ఇటీవల నకిలీ ఓటర్ కార్డ్ విషయంలో పార్లమెంట్‌తో పాటు బయట గందరగోళం నెలకొన్నది. ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సైతం ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల ఎన్నికల సంఘం దశాబ్దాల నాటి డూప్లికేట్ ఓటరు ఐడీ నెంబర్స్ సమస్యను రాబోయే మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం.

# దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా..

-మొదటిపేజీ తరువాయి

మాదిగల సంఖ్యకు తగిన విధంగా రిజర్వేషన్లు రావడంలేదంటూ రిజర్వేషన్లను వర్గీకరించాలంటూ ఎమ్మార్పీఎస్ ఓ ఉద్యమాన్ని చేపట్టింది. కొన్ని రాష్ట్రాలు వర్గీకరణను అమలుచేసే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆ తర్వాత కోర్టు కేసుల కారణంగా అవి నిలిపివేయాల్సి వచ్చింది. తాజాగా న్యాయస్థాన తీర్పుతో చిక్కుముడి వీడినట్లైంది.

**ఏన్నో ఏళ్లుగా..**

ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఈ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నారంటూ 1970 సంవత్సరంలోనే ఉద్యమం మొదలై.. కాలక్రమేణా తీవ్రరూపం దాల్చింది. జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ మాదిగల నుంచి వినిపించింది. విద్య, ఉద్యోగాల్లో మాదిగలు తక్కువగా ఉన్నారనే డిమాండ్‌తో వర్గీకరణ ఉద్యమం ఊపందుకుంది. మాదిగల పోరాటంతో 1995లో ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ మాదిగల వాదన నిజమేనంటూ 1996లో నివేదికను సమర్పించింది. ఈ నివేదికను ఆధారంగా చేసుకుని 1997 జూన్‌లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీగా వర్గీకరిస్తూ జీవో విడుదల చేసింది. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. దీనిని అసెంబ్లీ ఆమోదించగా రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. 2004లో దీనిని సుప్రీంకోర్టు కొట్టివేయడంతో చట్టానికి చుక్కు ఎదురైంది. ఎస్సీ కులల జాబితాలో జోక్యం, రిజర్వేషన్ల వర్గీకరణ అధికారం రాష్ట్రప్రభుత్వాలు లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పడంతో అప్పటినుంచి ఈ



సమస్య పెండింగ్‌లో పడింది. 2024లో సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా ప్రాతిపదికన కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇవ్వడంతో వివిధ రాష్ట్రప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చర్యలు చేపట్టాయి.

**తెలంగాణలో..**

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం జస్టిస్ షమీమ్ అక్తర ఏక సభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి అందించిన నివేదిక ప్రకారం మూడు గ్రూపులుగా విభజించి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసింది. ఎస్సీలో 3.288 శాతంగా ఉన్న వెనుకబడిన 15 కులాలను గ్రూప్-1లో చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 62.748 శాతంగా ఉన్న 18 కులాలను గ్రూప్-2లో చేర్చి వీరికి 9శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. మెరుగైన ప్రయోజనం పొంది 33.963 శాతంగా ఉన్న 26 కులాలను గ్రూప్-3లో చేరుస్తూ వీరికి 5శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. వాస్తవానికి జనాభా ప్రాతిపాదికన తమకు 11 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ భవిష్యత్తులో తగాదాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరించి బిల్లును ప్రవేశపెట్టగా అసెంబ్లీ ఆమోదించింది.

# బీసీ సంఘాలు అలా చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చిన గంటలోనే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పామని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అనేక నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన..**

ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. షమీమ్ అక్తర్ నివేదికను మార్చకుండా ఆమోదించామని గుర్తుచేశారు. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించిందని తెలిపారు. 59 కులాలు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరూ అడక్కముందే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ కులగనన ఆలోచన వచ్చిందని అన్నారు. 2011 తర్వాత ఇప్పటి వరకు కేంద్రం జనాభా లెక్కలు చేయలేదని అన్నారు. బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**చట్టబద్ధత కల్పించాలి..**

ఆయనకు కృతజ్ఞత సభ పెట్టాలి. రాహుల్ గాంధీకి పది లక్షల మందితో కృతజ్ఞత సభ పెట్టండి. పరేడ్ గ్రౌండ్‌లో ఈ సభ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని అన్నారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే నిర్వహించుకున్నామని చెప్పారు. అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తర్వాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కుల గణన సర్వే పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

**తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలి..**

'మొదటి విడతలో కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం రెండో విడతలో అవకాశం కల్పించాం. ఏ పరీక్షలోనైనా



మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కుల గణన సర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు%ొ% జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది బీసీలే. ఈ కులగణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. ఈ కులగణన పునాది లాంటిది.. ముందు అమలు చేసుకుని తర్వాత అవసరాన్ని బట్టి సవరణలు చేసుకోవచ్చు. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని అనుకునే వారి ట్రాప్‌లో పడకండి. ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరే. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్నవారవుతారు. మీ హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించండి. నేను మీకు మద్దతుగా నిలబడతా. గొర్రె కసాయిని నమ్మినట్లు బీసీ సంఘాలు పోయి సర్వేలోనే పాల్గొనని వారి మద్దతు అడుగుతున్నారు. సర్వే చేసింది మేము , జనాభా లెక్కలు తేల్చింది మేము. కొందరు వెళ్లి సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కలుస్తున్నారు. సర్వేకు సహకరించని, సర్వేలో పాల్గొనని పార్టీలు మీకు మద్దతు ఇస్తాయా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

**దళితులకు అండగా ఉంటాం..**

సుదీర్ఘమైన వర్గీకరణ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న చారిత్రాత్మకమైన సందర్భం ఇదని చెప్పారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 1960లోనే ఉమ్మడి రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య లాంటి దళితుడిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తుచేశారు. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ నియమించిందని తెలిపారు. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా కొనసాగిందని అన్నారు. బిల్లు ఆమోదానికి సహకరించిన అందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేశాం..**

'మేం అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదితో సుప్రీంకోర్టులో మన వాదనలు వినిపించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశాం. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. న్యాయని పుణులను సంప్రదించి వన్‌మెన్ కమిషన్‌ను ఏర్పాటు చేశాం. వన్‌మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుండా ఆమోదించాం. 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి పంచాం. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తాం. వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ సమర్థిస్తున్నారు. 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం. రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నా%ొ% ఇందిరమ్మ రాజ్యంలో మీకు అన్యాయం జరగదు. రిజర్వేషన్లను పెంచి వాటిని అమలు చేసే బాధ్యత మేం తీసుకుంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది

**హైదరాబాద్ :** మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు బీసీ నేతలు సత్కరించారు. సీఎం మాట్లాడుతూ ఈ అభినందనలు నాకు కాదు ఈ అభినందనలు అందించాల్సింది రాహుల్ గాంధీ కని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులసర్వే నిర్వహించాం. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలి. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుంది. అందుకే రాష్ట్రంలో బీసీ కులసర్వే నిర్వహించుకున్నాం . అసెంబ్లీలో ఫిబ్రవరి 4 కు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4 ను సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నాం. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తరువాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్ లో కులసర్వే పూర్తి చేశాం. మొదటి విడతలో కులసర్వేలో పాల్గొనని వారికోసం రెండో విడతలో అవకాశం కల్పించాం. పూర్తి పారదర్శకంగా కులసర్వేను పూర్తి చేశాం. ఏ పరీక్షలోనైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కులసర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం . జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు? జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పనిచేసినవారిలో ఎక్కువ మంది బీసీలే. ఈ కులగణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది.

## తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు 'సుప్రీం' నోటీసులు..!



కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. 2021లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటున్నారని ఏపీ పిటిషన్ వేసింది.

తెలంగాణ జారీ చేసిన 34ని జీవోను రద్దు చేయాలని ఏపీ సుప్రీంకోర్టు తలుపుతట్టింది. తెలంగాణ, ఏపీ వేసిన పిటిషన్లను ఒకేసారి కేంద్ర ప్రభుత్వం మంగళవారం విచారించింది. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

## ఇదేమి ప్రభుత్వం...

**హైదరాబాద్ :** అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రి హరీష్ రావు చిట్ చాట్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈరోజు కీలకమైన ప్రశ్నలు ఉన్నాయని సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలను రద్దు చేసుకుంది. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామన్నారు. తెలంగాణ ప్రభుత్వం హెచ్ఎండియే భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తుంది. టీజీఐఐసి 10 వేల కోట్లు, హెచ్ఎండియే ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎం డబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసి ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు.. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను సైతం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు. ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. బీఆర్ఎస్ హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేం 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తామన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. యాసంగి సీజన్ సంబంధించి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు.

**పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం**

వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. మల్లన్న సాగర్ క్రింద పంటలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టులలో నీళు ఉన్నా, పంటలకు నీళ్లు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయి. సిద్ధిపేట నియోజకవర్గంలో 43,363 మంది రైతులు ఉన్నారు. వారిలో 22,949 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యింది. ఇంకా 20,514 మంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఇంకా 22 వేల మంది రైతులకు రైతు భరోసా రాలేదు. 39 కోట్లు రైతు భరోసా అందింది. రావాల్సింది 37 కోట్లు ఉంది. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండియే భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. ప్రాజెక్టుల కింద పంటలు ఎండిపోతున్నాయి అంటే ఇది మా ప్రభుత్వ బాధ్యత అని నిన్నే నీటిపారుదల శాఖ అంగీకరించింది. అయితే దేవాదుల కింద వందల ఎకరాల పంటలు ఎండిపోయాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టులలో నీళ్లు లేవు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. మూడవ ప్రశ్న వరి ధాన్యం కొనుగోలు పై మా పల్లా రాజేశ్వర్ రెడ్డిది ఉండేది. వరంగల్ జిల్లాలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పాలమూరు జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్‌లో నీళ్లు ఉన్నా, రైతులకు నీళ్లు ఇవ్వడం లేదు. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? ప్రశ్నోత్తరాలు నిర్వహించడం తప్పనిసరి. ఒకవేళ జీరో అవర్ పెట్టకపోయినా, కచ్చితంగా క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీష్ రావు అన్నారు.

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనల తెలిపిన బీసీ ఎమ్మెల్యేలు బీసీ సంఘాల నేతలు



**హైదరాబాద్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నాయకులు.. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన బీసీ నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు. ప్రభుత్వానికి బీసీ సంఘాల నుండి ధన్యవాదాలు తెలుపుతున్నారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఉండేలా కుల గణన చేపట్టడం జరిగింది ముఖ్యమంత్రి సూచన మేరకు సర్వే లో పాల్గొననీ వారికి మరో అవకాశం ఇవ్వడం జరిగింది. 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి స్థానిక సంస్థల ఎన్నికలు అప్పటి వరకు వాయిదా వేసుకోవడం చట్టాలు చేస్తూ ముందుకు తీసుకుపోవడానికి మీ అందరి ఆకాంక్షలకు అనుగుణంగా చేశా. సభ నాయకుడిగా ముఖ్యమంత్రి సభలో స్పష్టంగా చెప్పారు. భవిష్యత్ లో మీ స్ఫూర్తి పోరాటం ఒత్తిడిని కొనసాగించాలి. ఒక్క ఘట్టం ముగిసింది ఢిల్లీలో మరో ఘట్టం ఉంది. అన్ని రాజకీయ పార్టీలు సపోర్ట్ చేశాయి సుప్రీం కోర్టులో కూడా ఇబ్బందులు లేకుండా ప్రామాణికంగా సర్వే చేయడం జరిగింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎప్పటిపక్కపుడు పర్యవేక్షణ చేశారు. ఢిల్లి లో సాధించుకోవడానికి మీరు అందరూ గట్టిగా నిలబడాలి పొరపాటు ఉత్పన్నం కాకుండా మన గొంతు ఒక్కటిగా ఉండి ప్రభుత్వం మద్దతు ఉండాలి. బలహీన వర్గాల నాయకుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు.

## ప్రధానికి, రైల్వే మంత్రికి రేవంత్ లెటర్

-మొదటిపేజీ తరువాయి



చర్చించేందుకు ప్రధాని కలిసి ఒప్పించేందుకు రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోరారు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కూడా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. ఇటీవల తెలంగాణలో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్‌కు పొట్టి శ్రీరాముల పేరు పెట్టాలని అందులో పేర్కొన్నారు. కొత్త టెర్మినల్ కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే తెలుగు ప్రజల ఆత్మగౌరవం అమరజీవి పొట్టిశ్రీరాములు పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎప్పటి నుంచో తెలుగు యూనివర్శిటీకి ఉన్న పొట్టి శ్రీరాముల పేరును తెలంగాణ ప్రభుత్వం తొలగించింది. ఆ పేరు స్థానంలో సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టారు. దీనిపై అన్ని వైపుల నుంచి విమర్శలు రావడంతో కొత్తగా నిర్మించిన టెర్మినల్‌కు ఆ పేరు పెట్టాలని కేంద్రానికి సూచిస్తున్నారు.

# సంపాదకీయం

## దివ్యాంగులకు చేయూత

# మానవ ధర్మం

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 3వ ఆదివారం నిర్వహించడం ఆనవాయితీగా ఉండేది. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవంను జరుపుకునేవారు. గతంలో యుద్ధాలలో వికలాంగులైన సైనికులు మాత్రమే ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారము నాడు వికలాంగుల దినోత్సవము జరుపుకునేవారు. దానిని ఐక్యరాజ్య సమితిలో ఆమోదించి అన్ని రకాలుగా వికలాంగులైన వారందరు ప్రపంచ యావత్తు ఈ వేడుకలను నిర్వహించు కోవాలని ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారాన్ని "ప్రపంచ వికలాంగుల దినోత్సవము"గా ప్రకటించ బడినది. అలాగే 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరముగా ఐక్యరాజ్య సమితి ప్రకటించటం, ఆ సంవత్సరములో ఎన్నో కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో 1976లో ఐక్యరాజ్య సమితి 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా ప్రకటించింది. అలాగే, 1983 నుండి 1992 వరకు ఐక్యరాజ్య సమితి వికలాంగుల దశాబ్దంగా ప్రకటించింది. ఎన్నో వర్గాల వారికి అనగా కార్మికులకు మేడే – మే 1వ తేదీన, పిల్లలకు చిల్డ్రన్ స్డే నవంబర్ 14వ తేదీన, మహిళలకు ఉమెన్స్ డే మార్చి 8వ తేదీన చివరకు ప్రేమికులకు వాలెంటైన్స్ డే ఫిబ్రవరి 14వ తేదీన ఇలా ప్రతిదానికి ఒక నిర్దిష్టమైన తేది ఉంటే వికలాంగులకు మాత్రం నిర్దిష్టమైన తేదీ లేకుండేది. మార్చి 3వ ఆదివారం "ప్రపంచ వికలాంగుల దినోత్సవము" జరుపడం వలన ప్రతి సంవత్సరము ఏదో ఒక తేదీన రావడం వలన ఫలాన తేది నాడు వికలాంగుల దినోత్సవము అని గుర్తించ లేకపోవడం జరిగినది. ఈ విషయమై 1994వ సంవత్సరము మొదటిలోనే ఐక్యరాజ్య సమితిలో మరొక పర్యాయం చర్చించి మార్చి 3వ ఆదివారం నాడు జరుపుతున్న "ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని" 1994 నుండి డిసెంబర్ 3వ తేదీనాడు "అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవముగా" జరపాలని ప్రకటించ బడినది. ఆ నాటి నుండి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరము డిసెంబర్ 3వ తేదీనాడు యావత్తు ప్రపంచములో నిర్వహించ బడుచున్నవి. 1995 వికలాంగుల హక్కుల చట్టం వచ్చినప్పటి నుండి వికలాంగుల సంక్షేమము మరియు అభివృద్ధి కై పలు పథకాలు ప్రవేశ పెట్టబడినవి. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం వికాలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1981లో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ఏర్పాటు చేయడం, తరువాత 1983లో వికలాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. వాస్తవానికి ఆంగ్ల భాషలో హ్యాండి క్యాప్ డ్, డిజేబుల్డ్, ఫిసికల్లీ ఛాలెంజ్డ్ అని రక రకాల పదాలు వాడుతున్నా, తెలుగులో అంగవికలులను "వికలాంగులు" కాకుండా "దివ్యాంగులు"గా పేర్కొనడం సమంజసంగా భావించి, సాధ్యమైనంత వరకూ వికలాంగులు అనే పదం వాడుక భాషలో తీసేసి, అలాగే దివ్యాంగులు పదమే వాడుతున్నారు. సమాజంలోని దివ్యాంగుల పట్ల స్వాభావిక గౌరవం, వ్యక్తిగత స్వయం ప్రతిపత్తి, వివక్షత లేని సమాజం, అవకాశాల సమానత్వం, అవరోధ రహిత వాతావరణం నిర్మాణం కొరకు, దివ్యాంగుల హక్కులకు కలుగ జేయడానికి కేంద్ర ప్రభుత్వం 2016లో దివ్యాంగుల హక్కుల చట్టాన్ని రూపొందించింది. దీన్ని రాష్ట్ర స్థాయిలో అమలు చేయడానికి గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల హక్కుల నియమాలు 2018లో రూపొందించారు. ఈ చట్టంలో భాగంగా దివ్యాంగులకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించడానికి ప్రత్యేక హక్కులతో పాటు 5% రిజర్వేషన్ కల్పించారు. వారి స్వాలంబనకై తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు ఏడు లక్షల 30 వేల దివ్యాంగులకు ప్రతి నెల మూడు వేల పదహారు రూపాయలు పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నది. అలాగే వారికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో వెళ్లడానికి అవరోధ రహిత వాతావరణం కల్పించుటకు, అన్ని సంస్థల్లో ర్యాంపులు నిర్మాణమే గాక అచట దివ్యాంగులు ఉపయోగించుకునే మూత్రశాలలు, వీల్ చైర్ లు ఏర్పాటు చేయడానికి ఈ చట్టం వీలు కల్పించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించడానికి స్వయం ఉపాధి పథకం కింద 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నది ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతికను జోడించి అనేక అభివృద్ధి చెందిన ఉపకరణాలను కూడా అందజేయడం జరుగుతున్నది.

# కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు



నంబూద్రిపాద్ భారతీయ కమ్యూ నిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన రాజకీయవేత్త, సిద్ధాంతకర్త. దేశ చరిత్ర లో గుర్తింపు పొందిన గొప్ప కమ్యూనిస్టు నాయకులు. భారత దేశంలో కాంగ్రెసేతర సంబంధిత కమ్యునిస్టు పార్టీ పక్షాన ఎన్నికైన తొలి ముఖ్యమంత్రిగా వినుతి కెక్కారు. మార్క్సు వాద సూత్ర బద్ధు డు, విప్లవవాది, రచయిత, చరిత్ర కారుడు. మార్క్సు వాద కమ్యూని స్టు పార్టీ ఆచరణ వాదిగా, క్రియా శీలక నేతగా, 14 యేళ్ళ పాటు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన తీసుకున్న చొరవ, ముందు చూపు గల నిర్ణయాలవలనే దేశంలో ఈనాడు జాతీయ స్థాయి సంకీర్ణ ప్రభుత్వ రాజకీయాలకు భూమిక అయిందన్న మాట వాస్తవం. నంబూద్రిపాద్ కేరళలో శ్రీకారం చుట్టిన మౌలికమైన భూ సంస్కరణలు, విద్యా సంస్కరణ లను అనుకరించే ప్రయత్నాలు ఈ నాటికి ఇతర భారతీయ రాష్ట్రా లలో జరుగుతూనే ఉన్నాయి. సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి ఉన్నా, భూస్వామి కుటుంబంలో పుట్టినా శ్రామిక వర్గ లక్ష్యాలకు అంకితమై శ్రామిక విప్లవ ఉద్యమంలో అగ్ర నాయకుడిగా ఎదిగారు. ఇఎంఎస్ నంబూద్రిపాద్ బహు ముఖ ప్రజ్ఞాశాలి, మార్క్సిస్టు రుషి, నిరంతర క్రియాశీలి. అవిశ్రాంత కలం యోధులు. సాహితీ విమర్శ కులు. సాంస్కృతిక సైనికుడు. పాలనా చతురులు. సిద్ధాంత, ఆచరణల సంగమం. విప్లవ మేధావి. భావితరాలకు చెరగని ఆదర్శం. ఒకనాటి భారత రాష్ట్ర పతి కెఆర్ నారాయణన్ అభివర్ణించి నట్లుగా 20వ శతాబ్దపు మహోన్నత వ్యక్తి. ఇ.ఎం.ఎస్. అనే పేరుతో ప్రసిద్ధి కెక్కిన ఏలాంకుళం మనక్కళ్ శంకరన్ నంబూద్రిపాద్, (1909 జూన్ 13 %–% 1998 మార్చి 19) 1909 జూన్ 13 నాడు, ప్రస్తుత మలప్పురం జిల్లా పెరింతాళ్ మన్న తాలూకా ఏలాంకుళం గ్రామంలోని అగ్ర బ్రాహ్మణ కుటుంబంలో జన్మిం చారు. తండ్రి పేరు పరమేశ్వరన్ నంబూద్రిపాద్. విద్యార్థి దశనుంచే శాస్త్రీయ భావాలు అలవరుచు కున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. చిన్న వయసులోనే ఆయన వి.టి.భట్టాద్రిపాద్ మొదలయిన పెద్దవారికి చేయూతగా, కేరళ నంబూద్రి కుటుంబాలలో పాతుకు పోయిన కులవివక్ష, సాంప్రదాయ వాదం ధోరణులకు వ్యతిరేకంగా పోరాడారు. చదువుకునే రోజుల్లో భారత జాతీయ కాంగ్రెస్ సహ చర్యంతో స్వాతం త్ర్య సంగ్రామంలో తీవ్ర కృషి చేసారు. 1931 లో కాలేజీని వదిలి స్వాతం త్ర్య పోరాటంలో చేరారు. సత్యా గ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. అప్పటినుంచి ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన కాంగ్రెస్ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. కేరళలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకరుగా వున్నారు. 1934 లో ఆయన కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు పార్టీ అఖిల భారత ఉమ్మడి కాలంలో కాంగ్రెస్ పార్టీకి, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మార్క్సిజంతో పరిచయం చేశారు. 1936 లో కేరళలో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక బృందాన్ని ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల్లో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ కేరళలో ఒక శక్తివంతమైన కమ్యూనిస్ట్ ఉద్య మం అభివృద్ధికి పునాదులు వేశా రు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, భూస్వామ్య వ్యతిరేక పోరాటం. రెండు పోరాటాలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. కేరళను ఏకీకృత భాషా రాష్ట్రంగా ఏర్పర్చడానికి దారితీసిన ఐక్య కేరళ ముఖ్య ప్రతిపాదకులలో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ మొట్టమొదట 1939 లో మద్రాసు ప్రొవిన్షియల్ శాసనసభకు ఎన్నికయ్యారు. కమ్యునిస్ట్ పార్టీని విస్తృత పరచడానికి ఆయన తన వాటగా వచ్చిన ఆస్తిని పార్టీకి విరాళంగా ఇచ్చాడు. అతను 1939–42 మరియు 1948–50 మధ్య అజ్ఞాతం లోకి వెళ్ళారు. ఆయన 1941 లో భారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి ఎన్నికయ్యారు. డిసెంబరు, 1950 లో సిపిఐ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెక్రటేరియట్ సభ్యునిగా పనిచేశారు. 1957 లో కేరళ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి ఎన్నిక లలో కమ్యూనిస్ట్ పార్టీ మెజారిటీ సాధించడంతో 1957 ఏప్రిల్ 5 నాడు కేరళ రాష్ట్ర ప్రథమ ముఖ్య మంత్రిగా పగ్గాలు చేపట్టి భారత దేశంలో మొట్టమొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కారు. త్వరలోనే భూ సంస్కరణల చట్టాన్ని,విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారు. వివాదాస్పదమైన పరిస్థి తుల్లో 1959 లో కేంద్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగం లోని 356 వ ప్రకరణం అనుసరించి రాష్ట్రపతి పాలన విధిస్తూ ఆ ప్రభుత్వాన్ని కూల్చి వేసింది. కేరళ శాసన సభకు 1960–64, తిరిగి 1970–77 కాలం లో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహ రించారు. 1967 లో రెండవసారి ముఖ్యమంత్రి కావడానికి నంబూ ద్రిపాద్ ముస్లిమ్ లీగ్ తో సహా 7 పార్టీల మద్దతు స్వీకరించారు. 1964 లో సిపిఐ (ఎం) ను స్థాపించిన తరువాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అందులో చేరారు. 1964 లో జరిగిన అఖిల భారత మహాసభలో పార్టీలో కేంద్ర కమిటీ మరియు పార్టీ పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆయన మరణం వరకు ఈ పదవిలో కొనసాగారు. 1977 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా పదవిని చేబట్టి 1992 వరకు ఆ బాధ్యతలను నిర్వహిం చారు. అన్ని వామపక్ష, ప్రజాస్వా మ్య, లౌకిక శక్తులను సమీకరిం చడంలో ఆయన నాయకత్వం అమూల్యమైనది. ఒక తెలివైన మార్క్సిస్ట్ సిద్ధాంత కర్తగా, భారతీయ సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం – లెనినిజం అన్వయించడంతో పాటు భారతీ య విప్లవం యొక్క వ్యూహానికి అనుగుణంగా సాగించాల్సిన, సాగించిన కృషిని ఆయన రచించారు. ఆయన వ్రాసిన పలు గ్రంథాలలో కేరళ చరిత్ర అనే పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందింది. భూమి సంబంధాలు, కేరళ, సమా జం, రాజకీయాలు, మార్క్సిస్టు తత్వశాస్త్రం, సాహిత్యం మరియు చరిత్రలపై ఆయన వ్రాసిన రచనల తో ఆయన్ను దేశంలోనే గాక ప్రపంచంలోనే అత్యంత ప్రభావ వంతమైన కమ్యూనిస్టు ఆలోచనా పరులలో ఒకరిగా గుర్తించ బడ్డాయి. విశిష్ట మార్క్సిస్ట్ సూత్రవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఆయన ముందు చూపుకు నిజాయితీ నిబద్ధతలకు కేరళ సాధించిన అభివృద్ధే తార్కాణం. ప్రజల యోజన ద్వారా కేరళలో అధికార, వనరుల వికేంద్రీకరణకు, అక్షరాస్యతా ఉద్యమానికి కృషి చేసారు. ఆంగ్ల, మలయాళ భాషల్లో అనేక పుస్తకాలు రచించిన నంబూద్రిపాద్ పత్రికా విలేఖరిగా కూడా సుపరి చితుడే. ఈ నాటికీ కేరళలో ఆయన పేరు, ఒకప్పటి ఈయన ప్రభుత్వ పనితీరుల గుఱించి దినదినం గొప్పగా చెప్పుకుంటూనే ఉంటారు. నంబూద్రిపాద్ 1998 మార్చి 19 న మరణించారు.

# ఆశలు రేకెత్తిస్తున్న అంతరిక్ష అంతర్జాలం



మన దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అందించడానికి జియో, ఎయిర్ టెల్ టెలికాం సంస్థలు ఎలాన్ మస్క్ కంపెనీకి చెందిన స్పేస్ఎక్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరం ఉంది. మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన ఇంటర్నెట్ అందించాలంటే ప్రస్తుత సాంప్రదాయ ప్రోటోకాల్‌తో సాధ్యం కాదు. దీనికి పరిష్కారంగా ఉపగ్రహ ఆధారిత ఇంటర్‌నెట్ మాత్రమే! ఎందుకంటే దీనికి టవర్స్, కేబుల్స్ అవసరం ఉండదు. మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్‌లో కొంచెం మోడిఫికేషన్ చేసి ఈ శాటిలైట్ ఇంటర్నెట్ పొందవచ్చు. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని మారుమూలలో ఉన్న గిరిజన ప్రాంతాలకు ఇంటర్‌నెట్ అందుబాటులోకి వస్తుంది. అలాగే నిత్యం ప్రయాణాలు చేసేవారికి వ్యాపార సంబంధిత సమాచారాన్ని పొందడానికి, గ్రామీణ ప్రజలు అన్నిరకాల ప్రభుత్వ సేవలు పొందడానికి, అధిక వేగవంతమైన ఇంటర్నెట్ అవసరమయ్యే వ్యక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, నిర్మాణ పనులు, సాంకేతిక సమస్యల కారణంగా అంతరాయాలకు గురయ్యే భూసంబంధమైన భౌతిక అడ్డంకులకు ప్రభావితం కాదు. సవాళ్లతో కూడిన వాతావరణాలలో, అత్యవసర సమయాల్లో కూడా నిరంతరాయంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని ఆస్వాదించవచ్చు. ఆర్థిక అభివృద్ధి, విద్య, కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడంలో సాయపడుతుంది. స్థిరమైన కనెక్టివిటీ అవసరమైన సముద్ర, విమానయాన పరిశ్రమలలో కూడా ఉపగ్రహ ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలపై ఆధారపడే ఒక రకమైన ఇంటర్నెట్ కనెక్షన్. సర్వీస్ ప్రొవైడర్లు ఇంటర్నెట్ సిగ్నల్స్ ఉపగ్రహానికి పంపిస్తారు. అవి డిష్ ద్వారా వినియోగదారులకు చేరుతాయి. అయితే ఇది మనం అనుకున్నంత సులభం కాదు. వీటికి ఎంతో సాంకేతికతతోకూడిన ఉపగ్రహాలు అవసరం. భూమధ్యరేఖకు 22,300 మైళ్ల ఎత్తులో ఉన్న జియోస్టేషనరీ ఉపగ్రహంతో తగు పరికరాల సహాయంతో భూమిపై నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (నాక్) అని పిలువబడే ప్రదేశంనుండి డేటాను ప్రసారం చేసి స్వీకరించవలసి ఉంటుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ సేవ సాధారణంగా వ్యక్తిగత వినియోగదారులకు భూస్థిర ఉపగ్రహాల ద్వారా అందించబడుతుంది. ఇవి సాపేక్షంగా అధిక డేటా వేగాన్ని అందిస్తాయి. కొత్త ఉపగ్రహాలు సెకనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్‌స్ట్రీమ్ డేటా వేగాన్ని సాధించడానికి 'క్యు' (కెయు) బ్యాండ్‌ని ఉపయోగిస్తాయి. అంతరిక్షంలో ఒక నిర్దిష్ట బిందువు వద్ద ఉపగ్రహాన్ని భూమి నుండి కదలకుండా కనిపించే కక్ష్యలో ఉంచడం వలన ఉపగ్రహం భూమిచుట్టూ ఒక కక్ష్యను ఖచ్చితంగా 24 గంటల్లో పూర్తి భ్రమణం చేస్తుంది. ఉపగ్రహం ద్వారా పంపబడిన సమాచారం కాంతి వేగంతో అంటే సుమారు సెకనుకు 1,86,000 మైళ్ళుతో నాలుగు సార్లు ప్రయాణించాలి. అంటే కంప్యూటర్ నుండి ఉపగ్రహానికి, ఉపగ్రహం నుండి నాక్ లేదా ఇంటర్నెట్‌కు, అక్కడ నుండి ఉపగ్రహానికి, చివరకు ఉపగ్రహం నుండి కంప్యూటర్‌కు తిరిగి వెళ్ళాలి. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని జాప్యం అంటారు. ఇది దాదాపు అర సెకను. ఉపగ్రహ ఇంటర్నెట్ వేగం సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ లేదా ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్‌ల వలే వేగంగా ఉండకపోవచ్చుగానీ భూమి మీద చాలా ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రధాన లోపాలలో ఒకటి జాప్యం. ఇది వినియోగదారు పరికరం అంతరిక్షంలో ఉపగ్రహం మధ్య డేటా సిగ్నల్‌లను ప్రసారం చేయడంలో ఆలస్యాన్ని సూచిస్తుంది. సంకేతాలు భూమి, ఉపగ్రహాల మధ్య చాలా దూరం ప్రయాణించాలి. ముఖ్యంగా జియోస్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జియో) ఉపగ్రహాలతో గుర్తించదగిన జాప్యాలు ఏర్పడతాయి. బ్యాండ్‌విడ్త్ పరిమితులు ఇంటర్నెట్ కనెక్షన్ సామర్థ్యం, వేగాన్ని ప్రభావితం చేస్తాయి. వర్షం, మంచు, ఇతర వాతావరణ పరిస్థితులు సిగ్నల్ ప్రసారానికి అంతరాయం కలిగించవచ్చు. దీని వలన సిగ్నల్ నష్టం లేదా డేటా రేట్లు తగ్గుతాయి. ఉపగ్రహాలకు స్పష్టమైన లైన్– ఆఫ్– సైట్ ఉన్న ప్రాంతాలలో ఉపగ్రహ ఇంటర్నెట్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. ఇది జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలలో లేదా అడ్డంకిగా ఉండే భూభాగాలు ఉన్న ప్రాంతాలలో సవాలుగా ఉంటుంది. ఈ పద్ధతిలో ఇంటర్నెట్ కోసం వేలాది ఉపగ్రహాలను ప్రయోగించడం వల్ల అంతరిక్ష శిథిలాలు ఢీకొనే అవకాశం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఉపగ్రహాలు జామింగ్, హ్యాకింగ్, ఇతర సైబర్ దాడులకు గురవుతాయి. ఇవి ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఉపగ్రహాల విస్తరణల సంఖ్య పెరగడం వలన పరిమిత రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రం కోసం పోటీ తీవ్రమవుతుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి అయ్యే అధిక వ్యయం లాంటివి పరోక్షంగా వినియోగదారు అనుభవాన్ని ప్రభావితం చేస్తాయి. కార్యాచరణ అడ్డంకులను కలిగిస్తాయి. వీటిని అధిగమించడానికి ఉపగ్రహ ఇంటర్నెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి డిజిటల్ అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వినూత్న పరిష్కారాలు, నియంత్రణ అమరిక సాంకేతిక పురోగతులు అవసరం. జాప్యాన్ని నివారించి ఇంటర్నెట్ వేగం విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు చిన్న మరింత కాంపాక్ట్ పరికరాలను వినియోగదారులకు అందిస్తున్నారు. వీటికి మోడెమ్, వైర్‌లెస్ రౌటర్, నెట్‌వర్క్ కేబుల్‌తో మాత్రమే అవసరం. భవిష్యత్తులో ఇది చౌకగా అందించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తాయని ఆశిద్దాం.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన..





**రామాయంపేట,మార్చి18 (సూర్యరేఖ)** రామాయంపేటలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ,ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం సహకారంతో రైతులకు నేరుగా శాస్త్రవేత్తల ద్వారా వివిధ సాంకేతిక సాగుకు సంబంధ అంశాలపై అవగాహనలో భాగంగా రైతు నేస్తం కార్యక్రమం విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ వేసవికాలంలో మామిడి పండ్ల తోటల సాగు యాజమాన్య పద్ధతులు,చీడపీడల నివారణ నీటి యాజమాన్య పద్ధతులు,అధిక దిగుబడులు సాధించడానికి వివిధ సాంకేతిక అంశాలను గూర్చి ప్రముఖ శాస్త్రవేత్త హరికాంత్ పండ్ల పరిశోధన స్థానం సంగారెడ్డి వారు రైతులకు వివరించడం జరిగింది.అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త సయ్యద్ అహమ్మద్ ఈ వేసవికాలంలో వివిధ పంటల్లో తీసుకోవాల్సిన చీడపీడల యాజమాన్యం, నీటి యాజమాన్య పద్ధతుల గూర్చి వచ్చే వానాకాలంలో నేల సంరక్షణ కోసం,సేంద్రియ కర్బన పదార్థం పెంపు కోసం పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా జనుము పంటల సాగు విధానం గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయి కృష్ణ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మైభారత్ నెహ్రూ యువక కేంద్ర మెదక్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు..

**కేంద్ర క్రీడల శాఖ యువజన సర్వీసులు ఉపాధి ఆఫర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు..**

**రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ నిర్వహణ..**

**వాలీబాల్,ఫుట్బాల్,కబడ్డీ,బ్యాడ్మింటన్,సెటిల్ క్రీడల్లో పోటీలు..**

**నేటి నుంచి కాలేజీ గ్రౌండ్లో క్రీడా పోటీలు..**



**రామాయంపేట,మార్చి18(సూర్యరేఖ)** యువతను చైతన్య పరచడానికి క్రీడలు యువజన సర్వీసుల శాఖ స్వయం ఉపాధి అవేర్నెస్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలోని యువతకు ఆటల ద్వారా స్ఫూర్తి కలిగించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని సిద్దిపేట నెహ్రూ యువ కేంద్ర అధికారి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రామాయంపేట పట్టణంలో గత 40 సంవత్సరాలుగా క్రీడలకు ప్రోత్సహిస్తూ అనేక శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్న యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ కు మెదక్ జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నెహ్రూ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక యువజ్యోతి నిర్వహిస్తుందని తెలిపారు.మెదక్ జిల్లా స్థాయి ఈ పోటీలలో వాలీబాల్,కబడ్డీ,ఫుట్బాల్ బ్యాట్మెంటన్,సెటిల్ పోటీలను 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు యువకులకు బాలురకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఉచితంగా క్రీడాలు నిర్వహిస్తూ భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.క్రీడల్లో పాల్గొన్న వారికి కేంద్ర మంత్రిత్వ శాఖ క్రీడాకారులకు సర్టిఫికెట్ అందజేస్తామన్నారు.క్రీడల్లో పాల్గొన్న వారికి అలాగే విజేతలకు మెరిట్ సర్టిఫికెట్,మెమోటోస్ అందజేయడం జరుగుతుందన్నారు.ఈ క్రీడల్లో పాల్గొనడానికి స్థానిక రామాయంపేట యువజ్యోతి కో-ఆర్డినేటర్ సత్యనారాయణకు పేర్లు అందజేయాలని కోరారు.9000752850 ఫోన్ నెంబర్ కు తెలియజేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ఈనెల సోమవారం 18 వ తేది నమోదు చేసుకోవాలని,19,20 తేదీల్లో క్రీడలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి..





## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి18(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లోని వీధి నెంబర్ 1 లో సుమారు రూ.28 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పార్టీలకతీతంగా నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ ను అభివృద్ధి చేయడానికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా రోడ్లు వేయిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి నాయకులు సంజయ్ పటేల్,న్యాలకొండ సుమన్ రావు, బొమ్మగోని రఘుపతి గౌడ్, చెల్లోజు ఎల్లాచారి,చింతకింది ప్రవీణ్, రంగరవి, గ్యార రవీందర్,అల్కాపురి సురేష్ కట్ట భాస్కర్,రమేష్ నాయక్, శ్రీనివాస్,సుకన్య, కొండేరు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

**42 శాతం బీసీలకు రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల హర్షం..**

**తెలంగాణ జన సమితి గ్రేటర్**



**హైదరాబాద్,మార్చి18 (సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రవేశపెట్టిన బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య,బీసీ జన సమితి అధ్యక్షుడు ఎస్. జస్వంత్ కుమార్,ముషీరాబాద్ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్,లు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...స్థానిక సంస్థలతోపాటు ఉద్యోగ నియమాకాలలో 42% రిజర్వేషన్లు అమలు చేసేందుకు సభ ఆమోదం పొందడం అభినందనీయమని అన్నారు.ఈ బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ బిల్లు ఆమోదం ద్వారా బీసీలు ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కింది స్థాయి నుంచి రాజకీయంగా రాణించడం ద్వారా తమ తమ సామాజిక వర్గాలు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించడానికి చిత్తశుద్ధితో ఉండాలని వారు కోరారు.ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి నాయకులు గుండెబోయిన రవీందర్ యాదవ్,అజయ్ గౌడ్,హనుమంత్ గౌడ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జోర్దార్ " పత్రిక ఎడిటర్ భాస్కర్ ను సన్మానించిన, బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు..



**బెల్లంపల్లి,మార్చి18 (సూర్యరేఖ)** జోర్దార్ పత్రికకు మంచిర్యాల జిల్లా ప్రతినిధిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ దండబోయిన భాస్కర్ ను పత్రిక యాజమాన్యం ఇటీవల ఎడిటర్, గా ప్రమోషన్ కల్పించినందుకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్(టేకుల బస్తీ) సభ్యులు మంగళవారం ప్రెస్ క్లబ్లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ...గత నాలుగు దశాబ్దాలుగా వివిధ పత్రికల్లో పని చేస్తూ,వార్తల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా నీతి నిజాయితీగా పత్రికా రంగంలో రిపోర్టర్ స్థాయి నుండి ఎడిటర్ వరకు ఎదిగిన భాస్కర్ ను అందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని తెలిపారు.పత్రికారంగంలో ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కారుకూరి సదానందం,(సాక్షర),కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే, (హిందీ పేపర్),ఉపాధ్యక్షులు ఇరుకుల్ల రమేష్,(వే 2 సామాజిక తెలంగాణ) ట్రెజరర్,కత్తుల నవీన్, (ఎన్ఎస్ టివి),సాగర్ (స్టార్ నైన్ టీవి) చిట్టి రమేష్,(విజేత) భాస్కర్,(తెలంగాణ క్రాంతి) తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ఆపాలని ఎమ్మెల్యేకు వినతి..

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి,మార్చి18 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని శాంతిఖని లాంగ్ వాల్ ప్రభావిత గ్రామాలైన బట్వాన్ పల్లి,పెర్కపల్లి,ఆకెనపల్లి,లింగపూర్,తాళ్లగురిజాల గ్రామాల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా లాంగ్ వాల్ వల్ల కలుగుతున్న సాగు త్రాగునీటి సమస్యలను,అలాగే భూ,జల,వాయు,ధ్వని కాలుష్యాలను ఎమ్మెల్యేకి వివరించి,ప్రభావిత గ్రామాల భవిష్యత్ మనుగడ కోసం శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టును శాశ్వతంగా రద్దు చేయించాలని శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేఖ పోరాట సమితి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభావిత గ్రామాల రైతులు సింగతి సత్యనారాయణ,రామగౌని అశోక్ గౌడ్,సింగతి రవి, సింగతి కిరణ్,సింగతి నరేందర్,గోమాస శ్రీనివాస్, గోమాస వినోద్,గోమాస సహదేవ్,తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల ఎల్ ఓసి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి18 (సూర్యరేఖ)** హాబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డినగర్ కి చెందిన దొడ్డి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు.విషయం స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెట్టుకూరి దినేష్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే ఎమ్మెల్యే ప్రభుత్వం నుండి రూ.2.50 లక్షలు ఎల్ ఓసిని మంజూరు చేయించి బాధితుడికి మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఆపదలో ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమి రెడ్డి,డాక్టర్ బి.వి చారి,కైలాష్ పతిగౌడ్,చెట్టుకూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం..




**నిజాంపేట,మార్చి18(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం ఎస్ డిఎఫ్,నిధులలో భాగంగా అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించామని తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో డ్రైనేజీ లేనందున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రూ.3 లక్షల వ్యయంతో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించామన్నారు.డ్రైనేజ్ నిధులకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మాగౌడ్,ఎల్లాగౌడ్,శ్రీనివాస్,పిట్లమహేష్,మాధవరెడ్డి,నాతి నారాగౌడ్,శంకర్ గౌడ్,నవీన్ గుప్తా,శ్రీనివాస్ గౌడ్,మల్లేషం,తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో నూతన డ్రైనేజీ పనులను పరిశీలించిన ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్






**గాంధీనగర్ లో నూతన సీసీ డ్రైనేజీ నిర్మాణం..**

**బెల్లంపల్లి,మార్చి18(సూర్యరేఖ)** బెల్లంపల్లి గాంధీనగర్ 13వ వార్డులో నూతన సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులుకొనసాగుతున్నాయి. మంగళవారం కొనసాగుతున్న నిర్మాణ పనులను ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ పరిశీలించారు.నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యతా లోపం లేకుండా గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహాయ సహకారాలతో బస్తీ వాసుల కష్టాలు తీరుతున్నాయని వెల్లడించారు.13వ వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు.మా కోసం మా బస్తీ ప్రజల కోసం,ప్రతిక్షణం ఆలోచించే ఏకైక నాయకుడు బండి ప్రభాకర్ యాదవ్ అని, ఎప్పటికైనా మాకు ఇలాంటి నాయకుడే కావాలని,మేము పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఈ నాయకుడిని ఎన్నుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.బస్తీ ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న తమ వంతు సహాయ సహకారాలు అందించే నాయకుడు బండి ప్రభాకర్ యాదవ్ అని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## న్యూహేమనగర్ కాలనీ పార్క్ అభివృద్ధికి రూ.20 లక్షల మంజూరు

**పార్కులో బోరును ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ బొమ్మక్ సుగుణ బాలయ్య**



**హైదరాబాద్,మార్చి18 (సూర్యరేఖ)** న్యూహేమనగర్ కాలనీలోని పార్కు అభివృద్ధికి రూ.20 లక్షల మంజూరయ్యాయి.మంగళవారం అభివృద్ధిలో భాగంగా పార్కులో బోరును మాజీ కార్పొరేటర్ బొమ్మకు సుగుణ బాలయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పార్కును సుందరవణంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నట్లు వెల్లడించారు.అనంతరం న్యూహేమనగర్ కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్ మాట్లాడుతూ...కాలనీ అభివృద్ధి కోసం అధికారులను కలుస్తూ అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కాలనీ అభివృద్ధి కోసం సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రమా,మోహన్ రావు,మల్లేష్,హమీద్ బాయి, కాంట్రాక్టర్ సత్యాశీలరెడ్డి కేశవ్ రెడ్డి,గిరి,రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది..

**సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ వ్యవహరించాలి ..**
**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**




**చిలుకానగర్,మార్చి18 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం ఎల్బీనగర్ జోన్ వెటర్నరీ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును కార్పొరేటర్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు వారి సిబ్బందితో కలిసి ప్రతి సంవత్సరం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మూగ జంతువులకు ముఖ్యంగా వీధి కుక్కలకు ఎండా కాలంలో నీళ్లు లేక ఇబ్బంది పడతాయన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నీళ్ల తొట్టిలను ఏర్పాటు కార్యక్రమాన్ని వివిధ కాలనీల బస్తీల ముఖ్య కూడళ్లలో అసోసియేషన్ అధ్యక్షులకు వారి కార్యవర్గానికి అందజేశారు.చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్,కళ్యాణ్ పూరికాలనీ, నార్త్ కళ్యాణపురి,బీరప్పగడ్డ ప్రాంతంలోని బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్,బీరప్పగడ్డలోని సౌత్ ప్రశాంత్ నగర్,ధర్మపురి కాలనీ,సాయిరాంనగర్ కాలనీ,శ్రీనగర్ కాలనీలలో నీళ్లతోట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, శ్యామ్,కాలనీల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మోతీలాల్,మధుకర్ రెడ్డి,సబర్ భాష,శేఖర్ రెడ్డి, వికాస్, అమరేందర్ రెడ్డి,శివారెడ్డి,కొండయ్య,శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కాడెం సుధాకర్..



**రాజేంద్రనగర్,మార్చి 18** బీజేపీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా రాజేంద్రనగర్ సర్కిల్ హైదర గూడ బస్తీకి చెందిన కాడెం సుధాకర్ ను రెండవసారి మంగళవారం నియమించారు. సంస్థగతంగా అనేక బాధ్యత బాధ్యతలు నిర్వహించి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాడెం సుధాకర్ మాట్లాడుతూ...పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు.దేశం కోసం ధర్మం కోసం పని చేసే పార్టీలో నరేంద్రమోడీ నాయకత్వంలో పని చేస్తున్నందుకు గర్వంగా,ఆనందంగా ఉందని పేర్కొన్నారు.పార్టీ అధిష్టానం కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తించి పదవులు ఇచ్చి గౌరవిస్తుందన్నారు.తనపై ఎంతో నమ్మకంతో రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియమించడం సంతోషంగా ఉందని సుధాకర్ తెలిపారు.రాష్ట్ర స్థాయిలో చోటు కల్పించడంపై కాడెం సుధాకర్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి,రాష్ట్ర నాయకత్వానికి,బిజెపి నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మరింత ఉత్సాహంతో పని చేస్తానన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గడప గడపకు చేరేలా తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.పార్టీ బలోపేతానికి మరింత రెట్టింపుతో పనిచేస్తానని అన్నారు.పార్టీ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అన్నపూర్ణ కాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**ఉప్పల్,మార్చి18(సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను మంగళవారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ప్రారంభించారు.అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ...రానున్న వేసవి కాల దృష్ట్యా డివిజన్ లోని అన్ని కాలనీల్లో ఉన్న వివిధ సమస్యలపై దృష్టి సారించి కాలనీవాసుల సౌకర్యార్థం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళతామన్నారు.సహకరించిన విద్యుత్ అధికారులకు అన్నపూర్ణ కాలనీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఏ.ఈ.నాగరాజు మాట్లాడుతూ. కాలనీలో నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చూస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.ఈ.నాగరాజు, కాలనీ అధ్యక్షులు నరసింహ గౌడ్,జివిస్ సంజయ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.ఎ.ప్రసాద్, యూసుఫ్ బాయ్,రాజమల్లు రాజలింగం,శంకర్ గౌడ్, ప్రేమసాగర్,సదానంద్, రిజ్వాన్ కుమార్ కమిటీ సభ్యులు,కాలనీవాసులు ట్రాన్స్ఫర్ మంజూరైనందుకు హర్షం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,మార్చి18 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఎడ్యుకేషన్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ ఈ.వి.నరసింహారెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని రామంతపూర్ ప్రగతినగర్ గల ఎంపీపీఎస్,ఇంద్రనగర్ లో అదనపు తరగతి గదులు, ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని కోరారు.ఉప్పల్ లోని అన్ని డివిజన్ల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని నర్సింహా రెడ్డి ఎమ్మెల్యేకి తెలియజేశారు.


## వరి రెక్కల పురుగుల్ల నివారణకు చర్యలు..

**మండల వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి**



**నిజాంపేట,మార్చి18(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన రైతు శ్రీధర్ రెడ్డి,వరి పొలాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వరి పొలంలో రెక్కల పురుగు ఆశించినట్టు గుర్తించారు.దీని నివారణకు గాను ప్రొఫైనోఫాస్ మందును సైపెరమెట్రిన్ తో కలిపి పిచికారీ చేయాలని రైతుకు సూచించారు.అలాగే నీరు కూడా అధిక మోతాదులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## చెరువులో దూకిన మహిళను రక్షించిన గ్రామ యువకుడు



**నిజాంపేట,మార్చి18(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన దండు చంద్రవ్వ మతిస్థిమితం సరిగా లేని కారణంగా స్థానికంగా ఉన్న గడిమ్ చెరువులో పడింది.ఇది గమనించిన గ్రామ యువకుడు బక్కోళ్ల కుమార్ సాహసంతో ఆమెను చెరువులో నుండి బయటకు తీసుకువచ్చి రక్షించాడు.108 వాహనానికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని ఆమె మెరుగైన వైద్య చికిత్స కోసం దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఆమెను రక్షించిన కుమారు,తో పాటు 108 సిబ్బంది స్వామి,సురేష్,లను పలువురు అభినందించారు.

## గుండె పోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి..



**నిజాంపేట,మార్చి18(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మాజీపేట రాజిరెడ్డి,(53)మంగళవారం గుండెపోటుతో మరణించడం జరిగింది.ఆయనకు రెండు రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ కాగా స్టంట్లు వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

# పేదలకు వైద్యం అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ..





**రామయంపేట,మార్చి18 (సూర్యరేఖ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ వివిఎస్ టి ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం మేడ్చల్ జిల్లా వారి సౌజన్యంతో కాళ్లకల్ గ్రామంలో పాత గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ ఏ.శ్రీరాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్,వైస్ చైర్మన్ పి.లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జీ.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు, దేమేయాదగిరి, మద్దెల సత్యనారాయణ,సభ్యులు శ్రీనివాస్, వి. సతీష్ రావు, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది,జిల్లా మనోహరాబాద్ మండలకు సంబంధించిన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సునీల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి..



**చేగుంట,మార్చి18(సూర్యరేఖ)**చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన పెండాల సునీల్ 28 గత వారం రోజుల క్రితం పులిమామిడి నుండి ద్విచక్ర వాహనంపై దౌల్తాబాద్ కు వెళ్తుండగా మార్గమధ్యలో బోనాల వద్ద ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనం ఢీకొనడంతో సునీల్ కు తీవ్ర గాయాలయ్యాయి.కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు.మృతుని భార్య భవాని ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## బచ్ పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే




**తుర్కయంజాల్,మార్చి18(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ వెంకటేశ్వరనగర్ కాలనీ ఇంజాపూర్ లో మంగళవారం బచ్ పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ డైరెక్టర్ కె.రూపారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.అరుణ జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి.అనంతరం రీజినల్ డైరెక్టర్ కె.రూపారెడ్డి వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అనేది ఒక మధురానుభూతి అని, అలాంటి బాల్య దశలో ప్రీ ప్రైమరీ దశను పూర్తిచేసుకుని ప్రైమరీ స్థాయికి వెళుతున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ స్నాతకోత్సవ పట్టాలను అందించారు.నేటి బాలలే రేపటి పౌరులని,చక్కని పౌరులుగా మారే అవకాశం కేవలం విద్యార్థి దశలోనే జరుగుతుందని,ఈ దశలో విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు చెప్పిన మాటలను గౌరవమిస్తూ దేశ ప్రగతికి చక్కని బాట వేయాలని తన ప్రసంగంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి మండల ఎంఈఓ శ్రీనివాస్



**రామాయంపేట,మార్చి18 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ మెదక్ జిల్లా విద్యాశాఖ ఎంఈఓ ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 10వ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు మండల ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. రామాయంపేట మండల వ్యాప్తంగా 5 పరీక్ష కేంద్రాలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి పాఠశాలల విద్యార్థులకు ఫర్నిచర్,టాయిలెట్స్,త్రాగునీటి సౌకర్యం అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా పరీక్ష రోజున ఉదయం 9 గంటలకు ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.ఈ పరీక్షలకు సమయం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని వెల్లడించారు. రామాయంపేట మండలంలోనీ ఐదు పరీక్ష కేంద్రాల్లో 752 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారు. ఇందులో అబ్బాయిలు 374 మంది అమ్మాయిలు 378 మంది ఉన్నట్లు వెల్లడించారు.ఈ పరీక్షల సమయంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో తమకు సహకరించాలని కోరారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు ఆమోదించిన పార్టీలకు కృతజ్ఞతలు



**రామాయంపేట,మార్చి18 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడుగు బలహీన వర్గాలకు విద్య ఉద్యోగ రాజకీయపరంగా 42% రిజర్వేషన్ ప్రవేశపెట్టి ఆమోదించినందుకు రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ బిల్లును వెంటనే పార్లమెంట్ కు పంపి కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వాన్ని తెలంగాణ అఖిలపక్షం కలిసి పార్లమెంట్ లో ఆమోదించే విధంగా కృషి చేయాలని బీసీ నాయకులు కోరారు.తెలంగాణలో వెనుకబడిన బడుగు బలహీన వర్గాల విద్య వైద్య రాజకీయంగా అవకాశం కల్పించిన కాంగ్రెస్,42% శాతం బిల్లుకు సహకరించిన కాంగ్రెస్పార్టీ,బీఆర్ఎస్,బిజెపి,సిపిఐ,సిపిఎం అన్ని పార్టీలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, జిల్లా క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు రెడ్డమైన నరేష్, పోచమ్మల గణేష్,రామాయంపేట మున్సిపాలిటి అధ్యక్షులు పిట్ల శ్రీశైలం, వికలాంగుల సంఘం అధ్యక్షులు కుమ్మరి కుమార్,బీసీ నాయకులు పోచమ్మల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించాలి..!




**అసెంబ్లీలో గొంతిప్పిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**
**ప్రజలు అడిగింది చేయకపోతే నేనెందుకు..**
**హనుమాన్ నగర్,భూపాల్ నగర్,జలాల్ బాబానగర్ గ్రామాలకు పట్టాలి ఇవ్వాలి..**
**కాంగ్రెస్ ప్రభుత్వం పైన పూర్తి విశ్వాసముంది..**
**నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మార్చి18** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అసెంబ్లీ వేదికగా గొంతెత్తారు.హనుమాన్ నగర్,భూపాల్ నగర్,జలాల్ బాబానగర్ ప్రజలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజ కవర్గ ప్రజలు ఆశీర్వదించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని,వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ప్రజలు అడిగింది చెయ్యడమే నా బాధ్యతని వివరించారు.

**మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ...**

గత 40 ఏళ్లుగా ఫారెస్ట్ భూముల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హనుమాన్ నగర్,భూపాల్ నగర్, జలాల్ బాబానగర్ గ్రామాల ప్రజలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నారని,వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గత ముఖ్యమంత్రులు వైయస్. రాజశేఖర్ రెడ్డి,రోశయ్య,కిరణ్ కుమార్ రెడ్డి,కేసీఆర్ లను అడగడం జరిగిందన్నారు.కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదని వాపోయారు.వారికి ప్రతి ఎన్నికల్లో పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరుగుతుందని,తనను నియోజకవర్గ ప్రజలు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని,వారు అడిగింది చేయాల్సిన బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. ఆ గ్రామంలో నీళ్లు రోడ్లు వేయాలన్నా ఇబ్బందికరంగా మారిందని అధికారులు,మంత్రులు సమీక్షించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ ప్రభుత్వమైనా ఆ గ్రామ ప్రజలకు పట్టాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిపైన పూర్తి విశ్వాసం ఉందని అన్నారు.ప్రజలు తనను నాలుగు సార్లు గెలిపించారని వాళ్ళ అడిగింది నేను చేయకపోతే నేను ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి శ్యాం కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్,మార్చి18(సూర్యరేఖ)**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి శ్యామ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ కార్యాలయంలో కేక్ కట్ చేసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎదుల కొండలరెడ్డి, కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన గుర్రం శేఖర్ రెడ్డి



**తుర్కయంజాల్,మార్చి18(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తుర్కయంజల్ కాశంగుట్టపై నిర్మిస్తున్న శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి గుర్రం శేఖర్ రెడ్డి రూ.5,00,116 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని,ఆ దేవుని కోరుకుంటూ ఆ దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేతరి స్వామి,చెక్క మల్లయ్య,సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ మేతరి అశోక్,చెక్క బాల్ నరసింహ,చెక్క సుధాకర్,మైలారం బాబు రావు,కొమ్మని దయానంద్,మేతరి బాబు తదితరులు పాల్గొన్నారు.


## సాగునీటి కోసం చిన్న శివనూర్ శివారులో రైతులు రాస్తారోకో



**చేగుంట,మార్చి18(సూర్యరేఖ)** సాగునీటి కాలువ కోసం గజ్వేల్ నుంచి చేగుంటకు వచ్చే దారిలో చిన్న శివనూర్ గ్రామ రైతులు రాస్తారోకో చేశారు.దీంతో చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి,ఇరిగేషన్ డిఈ మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు.అనంతరం రైతులు మాట్లాడుతూ..రామాయంపేట వెల్ కెనాల్ నుండి మా గ్రామాలకు నీళ్లు ఇవ్వాలని,తమ గ్రామాల ప్రజలు బతుకుతారని తెలిపారు.తాము ఎన్ని సార్లు ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎవరు పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికైనా జిల్లా మంత్రి కొండా సురేఖ,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిన్న శివనూర్ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**పరమేశ్వర్ రెడ్డి**



**రామంతపూర్,మార్చి18(సూర్య రేఖ)**మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం రామంతాపూర్ వలి కుతుబ్షాహీ మెట్రో మజ్జీద్ లో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తౌఫిక్,తావీడబోయిన గిరిబాబు,ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్,లూకాస్,పూస సత్తి,వల్లపు శ్రీకాంత్ యాదవ్,జలీల్ పాష, ఉదయ్ భాస్కర్ గంగపుత్ర,సతీష్ గౌడ్,జంగయ్య,జిమ్ సందీప్,అలీం, అస్లాం, భాస్కర్, ఆఫ్గల్,వాహెద్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో మెగా ఆరోగ్య శిభిరం..





**ప్రజల నుంచి విశేష స్పందన**

**రాజేంద్రనగర్,మార్చి18** రాజేంద్రనగర్ సర్కిల్ నియోజకవర్గంలో మానవ సేవే మాధవ సేవా, వైఆర్జికేర్,తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో రైల్వే స్టేషన్ బుద్వేల్,ఓల్డ్ కర్నూల్ రోడ్,జెఎస్ బెకరీ ఎదురుగా నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిభిరంలో షుగర్,బీపీ,హెచ్ఐవీ వంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం సంపూర్ణ సురక్ష కేంద్రం – ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సౌజన్యంతో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ... ఆరోగ్యమే అసలైన ఆస్తి అని,సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా మానవ సేవే మాధవ సేవా పథకంలో మరింత ఎక్కువ సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.పేదలు, అవసరమైనవారు ఉచిత వైద్య సేవలను పొందేందుకు సంస్థ ఎల్లప్పుడూ ముందుండి సహాయం అందిస్తుందని వివరించారు.సంపూర్ణ సురక్ష కేంద్రం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ...ఈ ఆరోగ్య శిబిరం ద్వారా హెల్త్ చెకప్, అవగాహన, అవసరమైన వారికి వైద్య సహాయం అందించగలిగినట్లు తెలిపారు.ఆరోగ్యపరమైన సమస్యలను ముందుగా గుర్తించి,తగిన సూచనలు అందించడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు తమ సంస్థ ముందుంటుందని,ప్రజలు వీటి ద్వారా లబ్ధిపొందాలని కోరారు.మానవ సేవే మాధవ సేవ సంస్థకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధవ సేవే మాధవ సేవా చైర్మన్ కుమారస్వామి,డైరెటర్లు కొంపల్లి జగదీష్,డాక్టర్ చేతన్, ఐసిటీసి కౌన్సిలర్లు రమణరెడ్డి, బోది రెడ్డి,ఎల్ టీ జేమ్స్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ జి శ్రీకాంత్, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, గోంత్యాల శ్రీనివాస్,హేమలత,గాయత్రి,పిహెచ్ ఎంటీ చంద్రకళ, ఏంపిహెచ్ఏ శిరీష ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**రామయంపేట,మార్చి18 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి సందర్శించారు. మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ స్పెషల్ డ్రైవ్ ను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఎస్సీ కాలనీ మొదటి వార్డులో త్రాగునీటి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.స్థానికంగా దగ్గరలో ఉన్న వ్యవసాయ పంట పోలాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ 22 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారికి 25% శాతం రాయితీని కల్పిస్తున్నట్లు తెలిపారు.రెండు లక్షలు ఎల్ఆర్ఎస్ ఉన్న వారు లక్షన్నర కడితే రెగ్యులరైషన్ స్కీమ్ వర్తిస్తుందని తెలిపారు.లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు.మున్సిపల్ ఆఫీసులో కూడా వినియోగదారులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని,దాని ద్వారా ఎల్ఆర్ఎస్ చెల్లించి రాయితీ పొందాలని తెలిపారు.ఈ అవకాశాన్ని లేఅవుట్ ప్లాట్ల యాజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 60 వేల ఎకరాలలో రైతులు వరి పంట సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. వేసవికాలంలో ఎండ తీవ్రత కారణంగా రైతుల పంట పొలాలను ఎప్పటికీ అప్పుడు వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించినట్లు తెలిపారు.ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపాలిటీ అధికారులు,తదితరులు ఉన్నారు.

# ఆర్ వెంకటాపూర్ లో ఉచిత వైద్య శిబిరం




**రామాయంపేట,మార్చి18(సూర్య రేఖ)** రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.రామాయంపేటకు చెందిన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.గ్రామీణ స్థాయి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్య బృందం 210 మందికి ఉచితంగా బిపి,షుగర్,థైరాయిడ్,మోకాళ్ళ నొప్పులు,కీళ్ల నొప్పులు,జ్వరం పరీక్షలు నిర్వహించారు.ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఇన్చార్జి నరేష్,అంకిత,సుబ్బలక్ష్మి,రేఖ తదితరులు పాల్గొన్నారు.

# చీమ్నపూర్ రోడ్డు వేసేది ఎప్పుడు..?

**మంచిగా వున్న రోడ్డును పాడుచేసిన మహానుభావులు**



**అందోల్,మార్చి18(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో ముందే రోడ్లు బాగాలేక నాన అవస్థలు పడుతుంటే చీమ్నపూర్ ప్రధాన రహదారి మంచిగా వున్న రోడ్డును తోవ్వి కొందరు మహానుభావులు అలానే విడిచి పెట్టారు.మరి ఎవరు తోవ్వమన్నారు..ఎవరు వేస్తారో తెలియక చిన్న చిన్న వ్యాపారాలు అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు రోడ్లపై నుండి పోయే వాహనాల నుండి రాళ్లు వచ్చి షాపులోకి రావటంతో అద్దాలు పగిలి,చాలా మంది వాహనదారులు బైక్ మీద నుంచి జారిపడి మోకాళ్ళు పగలకొట్టుకుంటున్నారు.అధికారులు సైతం రోజు రోడ్డుపై వెళ్తుంటారు. రాయికోడ్ చౌరస్తా అంటే బీదర్ నుండి జహీరాబాద్ హైదరాబాద్,నిజామాబాద్ నుండి వందల సంఖ్యలో వాహనాలు వస్తుంటాయి.అలాగే ఆదివారం రోజు సంత జరుగుతుంది. పల్లెల నుండి వచ్చి కూరగాయలు అమ్ముకొని జీవనం కొనసాగించే వాళ్లు,హోటల్ వాళ్లు,కిరాణా షాప్ వాళ్లు,బట్టల షాప్ వాళ్లు దుమ్ము ధూళికి చాలా నష్టం జరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు తోవ్వి నెలలు గడుస్తున్నా ఎవరికి అడగాలో తెలియక,దుమ్ము ధూళికి ప్రజలు ఆసుపత్రి పాలు అవుతున్నారు.కావున అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలని,పలు గ్రామాల ప్రజలు అధికారులను,రాజకీయ నాయకులను కోరుతున్నారు.

## చదువుతోపాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలి

**చేగుంట మండల విద్యాధికారి నీరజ**




**చేగుంట,మార్చి18(సూర్య రేఖ)** విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలని చేగుంట మండల విద్యాధికారి నీరజ అన్నారు.మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,యోగ,హర్యాని డాన్స్,మ్యాథ్స్,సైన్స్ ప్రదర్శనలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని,చదువులో మంచిగా రాణించినప్పుడే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు వస్తాయని,చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో రఘుపతి,రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి,రాధా, రమా, రమాదేవి, చల్లా లక్ష్మణ్,భవాని,మనోహర్ రావు,రేఖ,వెంకటేష్,శారదా,సురేందర్ సరస్వతి, ఉమా, శ్రీవాణి,ఉమామహేశ్వరి,సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ వార్త విలేకరిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చేగుంట,మార్చి18(సూర్య రేఖ)**మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రాంపూర్ గ్రామంలో సీనియర్ విలేకరి కాశీనాథ్ కు మాతృవియోగం కావడంతో కాంగ్రెస్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్ పరామర్శించారు.పరామర్శించిన వారిలో తాజామాజీ చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్,అయిత పరంజ్యోతి,తాజామాజీ సర్పంచ్ భాస్కర్,బుడ్డ భాగ్యరాజ్,జూకంటి రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చేగుంట,మార్చి18(సూర్య రేఖ)** చేగుంట ఎస్సీ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ అన్నారు.మంగళవారం మెదక్ జిల్లా చేగుంట మండలం చేగుంట ఒకటవ వార్డు ఎస్సీ కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మోజామీల్,ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి,సేవాదళ్ నాయకులు పుర్ర ఆగం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి..

**శివరాంపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం..**
**60 ఏళ్ల చరిత్రలో మొదటిసారి వార్షికోత్సవం జరుపుకున్న విద్యార్థులు..**
**ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు..**




**రాజేంద్రనగర్,మార్చి18** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. మంగళవారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దేనికీ తీసిపోరని అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు.అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు.పదో తరగతి విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...60 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన పాఠశాలలో మొదటిసారిగా వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సునిత,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మాదూరి ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కిషన్ నాయక్, ఉపాధ్యాయులు సుదర్శన్,నరసింహచారి,రూప, జనార్ధన్ చారి,గంగ నాయక్,సురేష్, ఉదయ లక్ష్మి, సారళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు





## ఆటపాటలతో అలరించిన విద్యార్థుల నృత్యాలు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయుల సూచన

**టేక్మాల్ :-మార్చి 18:సూర్య రేఖ :-** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి..ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ వీడిపోమంటు స్టూడెంట్ నెంబర్ వన్ సినిమా తరహాలో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు9వ తరగతి విద్యార్థులు. టేక్మాల్ మండలం ఎలకుర్తి హై స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాఠశాల నుండి పాస్ అవుతున్న పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... మా పదో తరగతి విద్యార్థులు పాఠశాల ద్వారాలను విడిచిపెట్టి సాహసం మరియు సవాలతో కూడిన కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్నందుకు ఇది మాకు కృతజ్ఞత మరియు భావోద్వేగాలతో నిండిన రోజు అని ఉపాధ్యాయులు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ఈ స్కూల్ నుంచి వెళ్తూ ఉంటారని ఎంతో మంది ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులతో మంచి ర్యాంకులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు అందరూ పరీక్షలు ముగించుకొని వారు వెళుతున్నప్పుడు తమకు చాలా బాధగా ఉంటుందని విద్యార్థుల మీద వారి ప్రేమను వ్యక్తపరిచారు. అలాగే విద్యార్థులు వారి ఉపాధ్యాయులపై ఎంతో కాలం నడిచిన ఈ అనుబంధాన్ని మరువలేక పోతున్నామని ఎంతో స్థాయికి వెళ్ళినా తమ గురువుల్ని గుర్తుపెట్టుకుని గురువులను తల ఎత్తుకునే విధంగా గొప్ప స్థాయికి వెళ్తామని విద్యార్థులు తెలియజేశారు. మేము కార్యక్రమాన్ని స్వాగత పదాలు మరియు చిన్న ప్రార్థనతో ప్రారంభించాము 9వ తరగతి విద్యార్థులు పాఠశాల జీవితం వారి ఆనందాలు దుఃఖాలు, పోరాటాలు మరియు సరదాలను చిత్రీకరిస్తూ వారి సీనియర్లకు తగిన మరియు అర్థవంతమైన నృత్యం మరియు రంగురంగుల సంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని మధురమైన జ్ఞాపకాల ను నృత్యం ద్వారా గుర్తు చేసుకున్నారు ప్రేమ మరియు జ్ఞాపకం అవుట్ గోయింగ్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులందరికీ శాలువాలతో సత్కరించారు. తమ విద్యకు దేవాలయమైన పాఠశాలకు కృతజ్ఞతలు మరియు ప్రశంసలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, శాంసన్ రెడ్డి, సమీర్ అలీ, రమేష్, నరేష్, సిద్ధార్థ, శేఖర్, అరుణ,

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

పాక జ్ఞానేశ్వరి

**కామారెడ్డి,మార్చి18(సూర్య రేఖ)**మహిళలు లక్షాధికారులు అయ్యే మార్గం తెలంగాణ ప్రభుత్వం చూపిస్తుందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు ఎవరిమీద ఆధారపడకుండా లక్షలు సంపాదించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారని ఆమె అన్నారు.రాజీవ్ యువ వికాస పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు చెందిన 18 నుంచి 55 ఏళ్ల వయసున్న మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.4 లక్షల వరకు ఆర్థిక రుణ సహాయం రాష్ట్రం అందిస్తుందని ఆమె అన్నారు.అందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రధానంగా మహిళలు నిర్వహించే బ్యూటీ పార్లర్, టైలరింగ్, కర్రీ పాయింట్స్,బట్టల దుకాణం,కూరగాయల దుకాణం, అగర బత్తుల తయారీ,చీరల వ్యాపారం,లేడీస్ కార్నర్ వంటి వ్యాపారాలకు ఆర్థిక సాయం అందించనుందన్నారు.ఈ రుణాలపై 60 నుంచి 80% సబ్సిడీ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందివ్వనుందన్నారు.రాజీవ్ యువ వికాస ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు,కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,పాన్ కార్డు,ఫోటో,ఫోన్ నెంబర్,ఈ పథకం రేషన్ కార్డులో ఉన్న సభ్యులు ఉన్న ఒక్క మహిళకు మాత్రమే ఈ పథకం అమలవుతుందని ఆమె అన్నారు. అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏఐసీసీ మహిళ అధ్యక్షురాలు ఆల్కలాంబ,టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీతారావుల ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి బాధ్యతలు నిర్వహిస్తున్న పాకా జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మహిళల సభ్యత్వం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎంసీ నాయకురాలు వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి,టిఎంసి ప్రధాన కార్యదర్శి రేష్మ,టీఎంసీ కార్యదర్శి జాను,కామారెడ్డి ఏఎంసి చైర్మన్ స్వప్న,నాగరాణి రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.



# మండలిలో కవిత వర్సెస్ పొన్నం

**హైదరాబాద్ :** తెలంగాణ శాసన మండలిలో తులం బంగారం అధికార, విపక్షాల మధ్య మాటల మంటలు రేపింది. తెలంగాణ మహిళలను మోసం చేశామని స్వయంగా ప్రభుత్వం అంగీకరించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. మహిళా వ్యతిరేక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సిఎం దురుసుగా మాట్లాడడమే కాకుండా ఈ రోజు స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయబోమని చెప్పడమేంటంటూ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ కళ్యాణమస్తు పథకం. ఈ పథకంలో భాగంగా పెండ్లి సందర్భంగా ఆడపిల్లలకు రూ. లక్ష రూపాయల డబ్బుతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. అయితే ఎప్పటి నుంచి మీరు చెప్పిన తులం బంగారం ఇస్తారని శాసన మండలిలో కవిత ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన వివాహాలకు కూడా తులం బంగారం ఇస్తారా అని మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కవిత. కవిత ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ.. కళ్యాణమస్తు పథకాన్నిఅమలు చేసే ఆలోచన లేదని తెలిపారు. దీంతో ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో జరిగిన తులం బంగారం రచ్చపై బయటకు వచ్చిన తరువాత కవిత మీడియాతో మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలతో రెచ్చిపోయారు. కాంగ్రెస్ మెనిఫెస్టో చిత్తుకాగితమని తేలిపోయిందని, ప్రజలను, ముఖ్యంగా మహిళలను మోసం చేయడానికే ఇష్టానుసారం కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చి,ఇప్పుడు చేతులెత్తేస్తున్నారని విమర్శించారు.సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని పదే పదే అన్నారు, కానీ అవన్నీ అబద్దాలేనని శాసన మండలి సాక్షిగా తేలిపోయిందన్నరు కవిత. కళ్యాణమస్తు పథకమే కాకుండా మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న హామీ, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్న హామీలు అమలుపై అనుమానాలు నెలకొన్నాయని తెలిపారు. ప్రభుత్వ వైఖరి చూస్తే మహిళలను చిన్నచూపు చూస్తున్నట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు తప్పకుండా బుద్ధిచెబుతారని హెచ్చరించారు. మరోవైపు తెలంగాణలో మిర్చి పంటకు రూ. 25 వేలు కనీస మద్ధతు ధర ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిర్చి ధరలు పడిపోయి రైతులు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడానికి నిరసనగా సహచర బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో కలిసి ఎమ్మెల్సీ కవిత శాసన మండలి ఆవరణలో ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండు మిర్చి దండలను మెడలో వేసుకొని ఎమ్మెల్సీలు వినూత్నంగా నిరసన తెలియజేశారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. నాఫెడ్, మార్క్ ఫెడ్ వంటి సంస్థ ద్వారా ప్రభుత్వమే మిర్చి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు పంటకు కూడా రూ. 15 వేల మేర కనీస మద్ధతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు. సుగంధ ద్రవ్యాల బోర్డు పరిధిలోకి మిర్చి పంటను కూడా తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్నికోరారు కవిత.





## రాజీవ్ యువ వికాసం స్కీమును సద్వినియోగం చేసుకోండి

కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,మార్చి18(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం స్కీంను ప్రారంభించిందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాస్ తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.అందులో భాగంగానే రూ.4 లక్షల రుణాలు ఇవ్వబోతున్నామని తెలిపారు.ఇందులో 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ కూడా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు.ఈ పథకం బిసి,ఎస్టి,ఎస్సి,మైనార్టీ యువతి, యువకులకు ఈ పథకం వర్తింపజేస్తుందని ఆయన తెలిపారు

## రాష్ట్ర ముఖ్యమంత్రిని అనుచిత వాక్యలు చేసిన మహిళాపై కేసు..

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు
కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్



**తుర్కయంజాల్,మార్చి18(సూర్యరేఖ)** టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, మంగళవారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజుకి పిర్యాదు చేయడం జరిగింది.తెలంగాణ రాష్టంలో ప్రజా పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ఓర్వలేక ఇతర పార్టీ వాళ్ళు కొంతమంది ప్రజలతో తెలంగాణ రాష్ట్ర,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వాక్యలు,బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రిని దూసించి, అనుచిత వాక్యలు చేసిన మహిళాపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదిబట్ల ఎస్ఐ రాజుకు వినతి పత్రం అందజేశారు.

## దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే పరిపాలనపై దృష్టి పెట్టవచ్చు

లక్ష్మీనారాయణ




**కామారెడ్డి,మార్చి18(సూర్య రేఖ)** ఒకే దేశం..ఒకే ఎన్నిక..బిజెపి దృక్కోణంపై భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అధ్యక్షతన కార్యాలయ వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండాల లక్ష్మణ్ నారాయణ హాజరై మాట్లాడారు.దేశంలో ప్రతి సంవత్సరము ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక ఎన్నిక జరుగుతుంటే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆర్థికంగా కూడా చాలా భారం కలుగుతుందని,రాజకీయంగా కూడా అనుచితి ఏర్పడుతుందని అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దురద దృష్టితో జామిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ చైర్మన్గా,హోం మంత్రి అమిత్ షా,గులాబ్ నబి ఆజాద్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయడం జరిగిందని ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకేసారి రాష్ట్ర కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన తర్వాత నాలుగున్నర సంవత్సరాలు పాటు ఎన్నికలు లేకుండా కేవలం పరిపాలనపై దృష్టి కేంద్రీకరించవచ్చని ఆయన అన్నారు.అంతేకాకుండా ఏ రాష్ట్రంలోనూ అయిన రాజకీయ అని చితి వచ్చి ప్రభుత్వం కూలిపోయిన కేంద్ర ప్రభుత్వం సరైన బలం లేక కూలిపోయిన మిగిలిన కాలానికి మాత్రం ఎన్నికలు నిర్వహించి తర్వాత యధావిధిగా అన్ని రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించవచ్చని ఆయన సూచించారు.అంతేకాకుండా జామిలీ ఎన్నికల నిర్వాహణ కోసం ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కాలపరిమితిని పెంచడం తగ్గించడం చేసి జామిలి ఎన్నికలు నిర్వహణ చేపట్టాలని కమిటీ సూచించిందని ఎండాల లక్ష్మీనారాయణ అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలకు పార్టీలు కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలని రాద్ధాంతం చేసి ప్రజల్లో అబ్రహత భావాన్ని పెంపొందించాలని చూస్తుందని,కావున ఈ అంశంపై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ,రాష్ట్ర,జిల్లా,మండల స్థాయిలో కార్యాలయంలో నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.పార్టీ ఉందని ప్రతి బిజెపి కార్యకర్త ఈ విషయంపై సమగ్ర సమాచారంతో ప్రజలకు,మీడియా మిత్రులకు వివరించి ప్రతిపక్షాల కుట్రాలను భగ్నం చేయాలని లక్ష్మీనారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్,రంజిత్,మోహన్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్రావు, కన్వీనర్ లింగారావు,నాయకులు వేణు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, భరత్, నరేందర్, రమేష్,శ్రీధర్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిల్ రుబా దెబ్బకు 'కె ర్యాంప్' చెకింగ్



ఇటీవలే విడుదలైన దిల్ రుబా కిరణ్ అబ్బవరంకు పెద్ద షాకే ఇచ్చింది. ముందు రోజు సాయంత్రం ప్రీమియర్ షో నుంచే నెగటివ్ టాక్ బయటికి వచ్చేయడంతో వాస్తవాన్ని అర్థం చేసుకున్న టీమ్ ఆ తర్వాత అనవసర ఆర్భాటాలు, బాణాసంచా కాల్చడాలు లాంటివి చేయకుండా సైలెంట్ అయిపోయింది. కనీసం పది కోట్లయినా వసూలు చేస్తుందనుకుంటే అందులో సగం కూడా తేలేని పరిస్థితి ఉండటంతో దాని ప్రభావం మార్కెట్ మీద ఎంత ఉంటుందనే దాని గురించి తర్వాతి నిర్మాతలు ఆందోళన చెందడం సహజం. నెక్స్ట్ నిర్మాణంలో ఉన్నది కె ర్యాంప్. ఇటీవలే అఫీషియల్ గా ప్రకటించారు. కేరళ కాలేజీ బ్యాక్ డ్రాప్ లో మంచి యూత్ ఫుల్ కంటెంట్ తో క్రేజీ రొమాన్స్ కూడా దట్టించారని దీని గురించి ఇన్ సైడ్ టాక్ ఉంది. రెగ్యులర్ షూటింగ్ ఇంకా వెళ్ళలేదు కానీ డిస్కషన్స్ లో ఉన్నవాళ్లు చెప్పిన దాని ప్రకారం ఓ రేంజ్ హాస్యం రాసుకున్నారట. లిప్ లాక్ కిస్సులు వగైరాలు కూడా ఉన్నాయట. అయితే దిల్ రుబా ఫలితం చూసిన కె ర్యాంప్ మరోసారి స్క్రిప్ట్ ని వడబోసి ఏమైనా పొరపాట్లు ఉన్నాయేమో సరిచూసుకునే పనిలో పడ్డట్టు సమాచారం. ఎంత యూత్ ని టార్గెట్ చేసుకున్నా వాళ్లకు నచ్చే విధంగా నెరేషన్ లేకపోతే ఏమవుతుందో దిల్ రుబా నిరూపించేసింది కాబట్టే ఈ జాగ్రత్త అవసరం.

## ఓటీటీలోకి లేటెస్ట్ సూపర్ హిట్ సినిమా..

లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ నటించిన తాజా చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'. అశ్వత్ మారిముత్తు తెరకెక్కించిన ఈ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లో . అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఫిబ్రవరి 21న తమిళంతో పాటు తెలుగులోనూ ఒకే సారి థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ముఖ్యంగా యూత్ ను ఈ మూవీ బాగా ఆకట్టుకుంది. ప్రదీప్ రంగనాథన్ తన యాక్టింగ్ తో మరోసారి అదరగొట్టాడు. అనుపమా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తన స్క్రీన్ ప్రజెన్స్ తో మరోసారి ఆడియెన్స్ ను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాతో కుర్రకారు కొత్త క్రష్ గా మారిపోయింది కయాదు లోహర్. డైరెక్టర్ శంకర్, బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ లాంటి ప్రముఖులు సైతం రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీపై ప్రశంసలు కురిపించారు.





## బోల్డ్ హీరోయిన్‌గా సూపర్ క్రేజ్

ఈ క్యూటీ ఒకప్పుడు టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్. ఇప్పుడు కూడా సినిమాల్లో నటిస్తుందనుకోండి.. కానీ.. ఆ క్రేజ్ లేదు. అందం, ట్యాలెంట్ ఉన్న ఈ అమ్మడు ఒకప్పుడు బాగా సెన్సేషన్ అయ్యింది. కానీ రాను రాను సినిమా అవకాశాలు తగ్గిపోయాయి. ఒకప్పుడు తన సినిమాలతో అరకోటికి పైగా సంపాదించిన ఈ అందాల తార ఇప్పుడు కేవలం టాక్ షోలకే పరిమితమైంది. అప్పట్లో బోల్డ్ పాత్రలతో అలరించిన ఈ అందాల తార ఇప్పుడు బోల్డ్ కామెంట్స్ తో తరచూ వార్తల్లో నిలుస్తోంది. తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ లోనూ సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ మరెవరో కాదు తేజస్వి మదివాడ. ఇది ఆమె చిన్ననాటి ఫొటో. సినిమాల్లో ఎప్పుడు అల్లరిగా, చలాకీగా కనిపించే ఈ అందాల తార జీవితంలో ఎన్నో కష్టాలున్నాయి. తల్లి చిన్నప్పుడే చనిపోయింది. తండ్రి మందుకు బానిసయ్యాడు. దీంతో ఇంటి నుంచి బయటకు వచ్చి అనాథాశ్రమంలో పెరిగింది. ఎన్నో ఇబ్బందులు పడి చదువు కొనసాగింది. రెండేళ్లపాటు లంచ్ టైంలో పానీపూరి తిని కడుపు నింపుకున్నానంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్వి. కాగా జర్నలిజం చదివిన ఈ ముద్దుగుమ్మ నటనపట్ల ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది.మహేశ్ బాబు నటించిన సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో ఈ భామకు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత ఆర్జీవీ తెరకెక్కించిన ఐస్ క్రీమ్ సినిమాలో సోలో హీరోయిన్ గా నటించింది. అయితే తన కెరీర్ లో ఎక్కువగా సెకెండ్ లీడ్ పాత్రలనే పోషించింది తేజస్వి. అందులోనూ చాలా వరకు బోల్డ్ పాత్రలే. అలాగనీ ఈ సొగసరి ఆదాయం తక్కువేమీ కాదు. ఇన్ స్టాగ్రామ్ లో ఒక పోస్ట్ పెడితే లక్షల రూపాయలు వచ్చేవని ఒక సందర్భంలో చెప్పుకొచ్చింది తేజస్వి. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. అంతా తలకిందులైంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ కేవలం టాక్ షోలకే పరిమితమైంది.



## చిరంజీవితో అనిల్ రావిపూడి మాస్టర్ ప్లాన్!

సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవితో ఓ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ ఇంకా సెట్‌పైకి వెల్లలేదు కానీ.. అనిల్ మాత్రం అప్పుడే ప్రమోషన్స్ మొదలెట్టేశాడు. సంక్రాంతికి వస్తున్నాం ప్రమోషన్స్‌లోనే చిరు సినిమాను అధికారికంగా ప్రకటించాడు. ఈ కథ కూడా కామెడీ పంథాలోనే సాగుతుందని హింట్ ఇచ్చేశాడు. అనిల్ రావిపూడి బలమే కామెడీ.. ఇక చిరంజీవి కామెడి టైమింగ్ గురించి అందరికి తెలిసిందే. వీరిద్దరు కలిసి ఓ కామెడీ సినిమా చేస్తున్నారంటే..దానిపై కచ్చితంగా భారీ అంచనాలు ఉంటాయి. ఆ అంచనాలకు తగ్గట్టే స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడట అనిల్. ఈ సినిమాలో చిరంజీవిని సరికొత్తగా చూపించబోతున్నారట. అలాగే కథలో కూడా కొత్తదనం ఉండేలా ప్లాన్ చేస్తున్నాడట. చిరు మూవీ అనగానే.. డూయెట్లు, లవ్‌ట్రాక్ మస్ట్. కానీ అనిల్ వాటి జోలికి వెళ్లడం లేదట. చిరంజీవిని కంప్లీట్ ఫ్యామిలీమెన్‌గా చూపించబోతున్నారట. చిరంజీవి వయసు తగ్గట్టుగానే పాత్రను రాసుకున్నారట. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇంద్ర తర్వాత చిరంజీవి రాయలసీమ నేపథ్యంలో సినిమా చేయలేదు. ఇంద్రలో కూడా సీమ యాసను పూర్తిగా వాడలేదు. కానీ ఈచిత్రంలో చిరంజీవి పూర్తిగా రాయలసీమ యాసలోనే మాట్లాడతారట. డైలాగుల విషయంలోనూ అనిల్ జాగ్రత్త పడుతున్నారట. ఇక ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రలకు భూమిక, మృణాల్ ఠాకుర్‌లను ఎంపిక చేసినట్లు టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,